




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 20-07-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 259 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## అధికారం అంటే అజమాయిషీ కాదు.. అందరికీ సంక్షేమం


### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి: అధికారం అంటే అజమాయిషీ కాదు.. అధికారం అంటే ప్రజల మీద మమకారం.. ప్రజలందరి సంక్షేమం అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. అర్హులై ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందనివారికి లబ్ధి చేకూరేలా.. కొత్త లబ్ధిదారుల ఖాతాలోకి సంక్షేమ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన ప్రసంగించారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా అందరికీ సంక్షేమంలో భాగంగా.. తాజాగా మరో 3 లక్షల పది వేల కుటుంబాలకు మేలు కలిగేలా ప్రభుత్వం వ్యవహరించింది. కొత్త లబ్ధిదారుల కోసం రూ.137 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు సీఎం జగన్. 'ఈరోజు మరో మంచి కార్యక్రమం జరుగుతోంది. మరో 3 లక్షలకు పైగా కుటుంబాలకు మేలు జరిగేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అర్హత ఉన్న ఉన్న ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఆగకూడద"ని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఆయన.

దరఖాస్తు చేసిన 3,39, 096 మందికి సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరుతుందని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఈబీసీ నేస్తం కింద మరో 6,965 మందికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. వైఎస్సార్ పింఛన్ కానుకకు కొత్తగా 2,99,085 మందిని ఎంపిక చేసినట్లు.. అదే విధంగా కొత్తగా 7,051 బియ్యం కార్డులు, 3,035 ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేసినట్లు సీఎం జగన్ వెల్లడించారు. న్యాయంగా.. అవినీతికి తావులేకుండా కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా.. పారదర్శకంగా అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంకల్పమని సీఎం జగన్ మరోసారి స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత సంక్షేమ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించి చెప్పాల్సిన అవసరం ఉందని సంబంధిత మంత్రులకు, అధికారులకు సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు.





ప్రభుత్వ విప్ గా నియామకం అనంతరం జిల్లా ఇంచార్జి మరియు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

## స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పోటీ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో భారతదేశంలోని వినూత్న ఆవిష్కరణలతో పట్టణాల యొక్క అభివృద్ధిని వివరించే ఉద్దేశంతో "సిటీస్ ఆఫ్ టుమారో" అనే అంశంపై ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. సిటీస్ ఇన్వెస్ట్మెంట్ టు ఇన్నొవేట్ సస్టైన్ (సిఐటిఐఐఎస్) కార్యక్రమం అనేది గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల శాఖ, ఫ్రెంచ్ డెవలప్మెంట్ ఏజెన్సీ, యూరోపియన్ యూనియన్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ యొక్క ఉమ్మడి కార్యక్రమం ద్వారా 12 నగరాలలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విశాఖపట్నంలో స్మార్ట్ సిటీ చాలెంజ్ లో ప్రభుత్వ తరువాయి 2లో..

## రూల్ 377 క్రింద రైతుల పై జీఎస్టీ భారంపై పార్లమెంట్ లో ప్రశ్న లేవనెత్తిన విశాఖ ఎంపీ ఎంవీవీ



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్): రైతులపై జీఎస్టీ భారంపై విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ పార్లమెంట్ లో రూల్ 377 క్రింద ప్రశ్న లేవనెత్తారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ ) పాలనలో, వ్యవసాయ పరికరాలు మరియు ట్రాక్టర్లపై ప్రస్తుత పన్ను రేటు 12 శాతం. నీటిపారుదల కోసం విద్యుత్తుతో నడిచే పంపులు, మట్టి తయారీకి వ్యవసాయ యంత్రాలు, పాడి యంత్రాలు, కంపోస్టింగ్ యంత్రాలు మరియు ముఖ్యంగా ట్రాక్టర్ వంటి వ్యవసాయ పరికరాలు రైతులకు ముఖ్యమైన సాధనాలు. ట్రాక్టర్లపైనే అధిక జీ ఎస్ టీ పన్ను రేటు తరువాయి 2లో..



## ఏపీలో పునరుత్పాదక ఇంధన

- రంగంలో 13,745 కోట్ల పెట్టుబడి
- రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన రంగంపై 13745 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెడుతున్నట్లు పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్.కె.సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన తరువాయి 2లో..

## నవరత్నాలు- ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం ప్రారంభం

- జిల్లాలో అర్హులైన 6115 మందికి లబ్ధి.
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అర్హులందరికీ ఆర్థిక తోడ్పాటు అందజేయాలనే లక్షంతో వివిధ సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో భాగంగా సంక్షేమ క్యాలెండర్ ని విడుదల చేసి , అందులో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం ప్రతి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. అయితే వైఎస్సార్ నవరత్నాలు మరియు ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ కారణాల వలన షెడ్యూల్ ప్రకారం అమౌంట్ అందని వారికి లేదా నిర్దిష్ట గడువు దాటిన తర్వాత గ్రీవెన్స్ క్లియర్ అయ్యి అర్హత ఉన్న వారికి ప్రభుత్వం ఏటా రెండు సార్లు ద్వైవార్షిక చెల్లింపులు చేయడం జరుగు తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గత డిసెంబర్ 2021 నుండి అర్హత కలిగి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందని వారి ఖాతాల్లో నగదు జమ కార్యక్రమం తరువాయి 2లో..



## బటన్ నొక్కితే బాధ్యత తీరిపోదు.. మానవత్వంతో స్పందించాలి

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్



అమరావతి: గోదావరి వరద తీవ్రత తగ్గుముఖం పట్టినా ముంపు బాధితుల ఇక్కట్లు రోజురోజుకీ పెరుగుతున్నాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ తరువాయి 2లో..



# చింతూరుకు జివిఎంసి పారిశుధ్య కార్మికులు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతూరుకు జివిఎంసి నుండి పారిశుధ్య కార్మికులను పంపిస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. మంగళ వారం వారు జివిఎంసి ప్రధాన కార్యాలయం నుండి అదనపు కమిషనర్ వై శ్రీనివాస రావు నేతృత్వంలో చింతూరు జోన్ కు 20 మంది చొప్పున పారిశుధ్య కార్మికులు ప్రత్యేక బస్సులలో పంపించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం, ఎం యుడి ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, ఎంఎ ప్రవీణ్ కుమార్ ఆదేశాల ప్రకారం అల్లూరి జిల్లాలో ఇటీవల భారీగా కురిసిన వర్షాల వలన ముంపుకు గురైన చింతూరుకు ప్రతి జోన్ నుండి 20 మంది చొప్పున పారిశుధ్య కార్మికులను పనిముట్లుతో సహా పంపడమైనదని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు యాప్రన్స్, గ్లౌజులు, తగినన్ని మాస్కులు, బ్లీచింగ్, చీపుర్లు, పారలు, బుట్టలు తదితర వస్తువులతో పంపడమైనదని తెలిపారు. ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. గతంలో హుదూద్ సైక్లోన్ సంభవించినప్పుడు మనం పడే బాధలు, ఇబ్బందులు మనకి ఇంకా గుర్తు వున్నాయని తెలిపారు. కావున జివిఎంసి తరుపున పబ్లిక్ హెల్త్ వర్కర్లను పంపుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎఎంఓహెచ్ కిరణ్ కుమార్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టలు తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడలో గీతం ఉచిత వైద్యశిబిరం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :

గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి ఆధ్వర్యలో మంగళవారం స్థానిక మధురవాడ సచివాలయం సమీపంలో గీతం ఉచిత దంత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత దంత వైద్య శిభిరంలో దాదాపు 185 మందికి పైగా స్థానిక ప్రజలు పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ బి.సునీల్‌కుమార్, డాక్టర్ ఎల్.శ్రీదేవి, డాక్టర్ కె.స్వాతి, డాక్టర్ డి.మాదవి, డాక్టర్ ఎమ్.శ్రీదీప్తి, డాక్టర్ ఎన్.లక్ష్మీ, డాక్టర్ యష్శ్వి, డాక్టర్ వై.రాజ్యలక్ష్మి, డాక్టర్ ఇ.విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు, బిపి, సుగర్, దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి కో ఆర్డినేటర్‌గా కె.ముత్యాల నాయుడు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

- ప్రతిపక్షాలకు సవాల్ విసిరిన 6 వార్డ్ వైసీపీ నేతలు
- మూడేళ్లలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి
- గతి, మతిలేని పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారు



మధురవాడ (విజయభాను న్యూస్) : భీమిలి నియోజకవర్గ పరిధిలోని 6వార్డు లో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేశామని దీనిపై చర్చకు తాము సిద్ధమని వార్డ్ వైసీపీ బహిరంగ సవాల్ విసిరారు. బుధవారం జోన్ 2 పరిధి 6వార్డు పీఎం పాలెం లో గల వైసిపి పార్టీ ఆఫీసులో వార్డ్ అభివృద్ధిపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ వార్డులో ఇప్పటివరకు 96 పనులకు గాను 23.56 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే పూర్తి చేశామని. మరో 129 పనులకు గాను 43 కోట్ల రూపాయలతో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రజల ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. వార్డులో gcc లేఅవుట్లో డ్రైన్స్, భగవాన్ దాస్ కాలనీలోని గెడ్డలు, అలాగే ఎన్నో ఏళ్ళగా అభివృద్ధికి నోచుకోని బక్కన్నపాలెం రహదారిని అభివృద్ధి పరిచామని అదేవిధంగా వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేశామని దీనిపై ఎలాంటి చర్చి కైన తాము సిద్ధమని ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అలాగే స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ కు వస్తున్న ఆదరణ తట్టుకోలేక గతి,మతి లేని ఈ పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో6 వార్డు అధ్యక్షులు బోట్ట అప్పలరాజు, సంజీవ్ యాదవ్, సియ్యాద్రి కనకరాజు, పోతిన మూర్తి బాబు, పోతిన ఎల్లాజీ, పోతిన ప్రసాద్, పిల్ల రమణ, లోహిత్, సాయి, జామి శివ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రూల్ 377 క్రింద రైతుల పై జీఎస్టీ భారంపై పార్లమెంట్ లో

# ప్రశ్న లేవనెత్తిన విశాఖ ఎంపీ ఎంవీవీ

సుమారు 70-80 వేల రూపాయల వరకు భారం పడుతుందని, ఒక ట్రాక్టర్ సగటు ధర 7-8 లక్షలు. ఇది రైతులపై పెనుభారాన్ని మోపడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన వ్యవసాయ పరికరాలపై పెట్టుబడి పెట్టడం కష్టంగా మారింది. జీ ఎస్ టీ పాలనకు ముందు, ట్రాక్టర్లు మరియు వ్యవసాయ పరికరాలు నిల్ వస్తువులుగా రేట్ చేయబడినందున పన్ను మినహాయింపు ఉంది. జీఎస్టీ యొక్క స్లాబ్ రేట్ల సవరణను ప్రభుత్వం పరిశీలిస్తున్నందున, వస్తువులను నిల్ రేట్‌కి మార్చడాన్ని పరిగణించాలని లేదా పన్ను రేటును 5 శాతానికి తగ్గించాలని మన దేశ రైతుల తరపున నేను ఆర్థిక మంత్రిని అభ్యర్థించాలనుకుంటున్నాను. రైతులు కొనుగోలుపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేసుకునేందుకు వీలుగా, వ్యవసాయ రంగానికి సబ్సిడీని అందజేసేందుకు శాతం. ఇది రైతులపై ఇన్‌పుట్ ఆర్థిక వ్యయాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది మరియు 75వ స్వాతంత్ర్య సంవత్సరానికి రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే ప్రధాన మంత్రి దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది కాబట్టి దీనిని తీవ్రంగా పరిగణించాలి అని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ కోరారు.

## నవరత్నాలు- ద్వైవార్షిక నగదు మంజూరు

# కార్యక్రమం ప్రారంభం

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. అమ్మ ఒడి, పెన్షన్, EBC నేస్తం, జగనన్న చేదోడు, మత్స్యకార భరోసా, రైతు ఇన్పుట్ సబ్సిడీ, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, డ్వాక్రా సంఘాల సున్నా వడ్డీ , వాహన మిత్ర, కాపు నేస్తం, చేయూత తదితర పథకాలకు సంబంధించి 3.40 లక్షల మంది అకౌంట్లలో రూ.137 కోట్లను లబ్ధిదారుల ఖాతాలకు మీట నొక్కటం ద్వారా జమ చేశారు అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పూర్తి సంతృప్తికర స్థాయిలో మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. లంచాలు, వివక్షతకు తావు లేకుండా పంపిణీ జరుగుతున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లాలో సుమారు 6115 మంది లబ్ధిదారులకు 5,53,64,409/- లబ్ధి చేకూరింది. జిల్లా నుంచి ఈ కార్యక్రమంలో కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున , ఎమ్మెల్సీ వరుదు కల్యాణీ, జెడ్పీ ఛైర్పర్సన్ జె. సుబద్ర, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ రమణ మూర్తి , రెల్లి కార్పోరేషన్ చైర్మన్ మధుసూదన, బీసీ కమిషన్ మెంబర్ పక్కి దివాకర్ , ఇతర సంబంధిత అధికారులు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి సమావేశానికి హాజరయ్యారు.

# ఏపీలో పునరుత్పాదక ఇంధన

ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. 2017-18 నుంచి ప్రారంభించిన ఈ పెట్టుబడులు 2022-23 వరకు కొనసాగుతాయి. గడచిన అయిదేళ్ళ కాలంలో రాష్ట్రంలో చేపట్టిన అనేక పునరుత్పాదక ఇంధన స్కీములు, కార్యక్రమాల అమలు కోసం కేంద్ర సాయం కింద 454 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు మంత్రి చెప్పారు. దేశంలో పవర్ గ్రిడ్‌తో అనుసంధానమైన సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టలలో అత్యధికం ప్రైవేట్ డెవలపర్స్ అభివృద్ధి చేసినవేనని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌కు తమ మంత్రిత్వ శాఖ అయిదు సోలార్ పార్క్‌లు మంజూరు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఆ అయిదు ప్రాజెక్టలకు సంబంధించిన పురోగతి వివరాలు ఇలా ఉన్నాయి...

అనంతపురంలో 1500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ పార్క్ దాదాపు పూర్తయ్యే దశలో ఉంది. అనంతపురం జిల్లాలోని ఎన్‌పీ కుంట, కడప జిల్లాలోని గాలివీడులో 9592 ఎకరాలలో ఇప్పటికే 1400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్రాజెక్టలు ప్రారంభమయ్యాయి. మరో 100 మెగావాట్లకు సంబంధించిన ప్రాజెక్ట్ డెవలపర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయాల్సి ఉందని మంత్రి తెలిపారు. అలాగే కర్నూలు జిల్లా గని, శకునాల గ్రామాల్లో 1000 మెగా వాట్ల సామర్థ్యంతో 5568 ఎకరాల్లో ఏర్పాటు చేసిన సోలార్ పార్క్ ప్రారంభమైనట్లు చెప్పారు. కడప జిల్లాలో 1000 మెగావాట్ల సామర్థ్యంతో 5600 ఎకరాలలో ప్రారంభించిన సోలార్ పార్క్ పనులు పురోగతిలో ఉన్నాయి.

అనంతరపురం జిల్లా తాడిపత్రి మండలంలోని తలారి చెరువు, ఆలూరు గ్రామాల్లో 2751 ఎకరాల్లో 500 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న సోలార్ పార్క్‌కు సంబంధించి మౌలిక వసతుల కల్పన పూర్తయింది. ఇప్పటికే 400 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌లలో ఉత్పాదన ప్రారంభమైంది.

అనంతపురం జిల్లాలోని రామగిరి, ముత్తువకుంట్ల గ్రామాల్లో 200 మెగావాట్ల సామర్థ్యంతో నెలకొల్పుతున్న సోలార్, విండ్ హైబ్రీడ్ పార్క్‌కు సంబంధించి డీపీఆర్‌ను ఇంకా సమర్పించాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్ కోసం 690 ఎకరాల భూసేకరణ జరిగింది. పార్క్‌లో మౌలిక వసతుల కల్పన పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.

# నగరంలో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంఖుస్థాపన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరానికి మరింత ప్రగతి పథంలో నడిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె నగరంలోని 4వ జోన్, 35వ వార్డులోని ఎస్ వి పి పూర్ణ మార్కెట్ లో రూ.19 లక్షల వ్యయంతో మౌళిక వసతుల కల్పనకు, గాజువాక జోన్, 86వ వార్డులో సుమారు రూ.1.70 కోట్ల వ్యయంతో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు, లేళ్ల కోటేశ్వరరావుతో కలిసి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో శాసనసభ్యులు, కార్పొరేటర్లు సమిష్టిగా నగర అభివృద్ధిపై ఎంతో కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. పూర్ణ మార్కెట్లో మౌళిక వసతుల కల్పనకు కార్పొరేటర్ భాస్కరరావు విన్నపం మేరకు రూ.19 లక్షలు కేటాయించి అభివృద్ధి చేయుటకు శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం గాజువాకలో 86వ వార్డులో సుమారు రూ.1.70 కోట్ల వ్యయంతో వార్డు లోని పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తామని, వాటిలో రామాలయం నుండి ఐటిఐ వరకు రూ.11.60 లక్షల వ్యయంతో బిటి రోడ్డు, లక్ష్మీ గణపతి నగర్ లో రూ.7 లక్షల వ్యయంతో సీసీ కల్వర్టు, కాలువలు, ఉడా ఫేజ్-2లో రూ.19.93 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు, శ్రీనగర్ లో రూ.18 లక్షల వ్యయంతో బిటి రోడ్డు, ఉడా ఫేజ్-5లో రూ.19.96 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు, ఉడా ఫేజ్-1లో రూ.18.30 లక్షల వ్యయంతో బిటి రోడ్డు, పాసలమ్మ కాలనీలో రూ.18.42 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, కల్వర్టు, కాలువలు, రాజీవ్ నగర్ లో రూ.16.30 లక్షల వ్యయంతో బిటి రోడ్డు, డాక్ యార్డ్ కాలనీలో రూ.18.21 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు, పెదయాతపాలెంలో రూ.19.99 లక్షల వ్యయంతో ఆర్ సి సి బాక్స్, కల్వర్టుల నిర్మాణాలకు శంఖుస్థాపన చేశామని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గానికి అభివృద్ధి కొరకు ప్రతి శాసనసభ్యులకు రెండు కోట్ల రూపాయల చొప్పున నిధులు అభివృద్ధి పనులకు కేటాయించారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం, కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ బాబు సహాయక ఇంజనీర్లు, వార్డు సచివాలయ కార్యదర్శిలు, వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పోటీ

పాఠశాలను నాడు-నేడు క్రింద ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. "సిటీస్ ఆఫ్ టుమారో" పోటీలకు సంబంధించి నాలుగు థీం లలో ఇది ఒకటని, ఈ ప్రాజెక్టు కింద 40 జివిఎంసి పాఠశాలలు పిల్లలకు అనుకూలంగా అభివృద్ధి చేయడమైనదని తెలిపారు. పైన పేర్కొన్న థీం ఆధారంగా విశాఖపట్నం నుండి ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు ప్రముఖ ఫోటోగ్రాఫర్లు రఘురాం, కేతకీ సేత్, సౌనక్ బెనర్జీ లతో కూడిన బృందం ఆధ్వర్యంలో ఎంపిక జరుగుతుందని, మొదటి బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతి రూ.25 వేలు మూడవ బహుమతి రూ.10వేలు అందిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి చివరి తేదీ.15.08.2022న అని తెలిపారు. విజేతలను అక్టోబర్ 2022లో న్యూఢిల్లీలోని ఇండియా హెబిటాట్ సెంటర్లో జరిగే పబ్లిక్ ఎగ్జిబిషన్లో ప్రదర్శిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ దిగువల వెబ్సైట్ ను చూడాలన్నారు.

## బటన్ నొక్కితే బాధ్యత తీరిపోదు..

# మానవత్వంతో స్పందించాలి

గోదావరి జిల్లాల్లో వందల గ్రామాలకు చెందిన ప్రజలు వరద నీరు కారణంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "వేల మంది వరద బాధితులు ఉంటే నామమాత్రంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇదంతా చూస్తుంటే వరద పరిస్థితులపై వైకాపా ఏమాత్రం అప్రమత్తంగా లేదని అర్థమవుతోంది. బటన్ నొక్కితే బాధ్యత తీరిపోయిందని వైకాపా నాయకత్వం భావిస్తోంది. మానవత్వంతో స్పందించి వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. కానీ, వరద బాధితుల గోడును పాలకులు పట్టించుకోవడం లేదు. బాధితులను ఆదుకోవాలని కోరితే రాజకీయం చేస్తున్నామని అంటూ.. పాలనా వైఫల్యాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ముంపు గ్రామాల ప్రజలను తరలించేందుకు కనీసం పడవలు కూడా ప్రభుత్వం సమకూర్చలేకపోయింది. ఆహారం కూడా ఇవ్వలేదు. రెండేళ్ల కిందట వచ్చిన వరదల సమయంలో పడవలు, ఆహారం సమకూర్చిన వారికి నేటికీ బిల్లులు చెల్లించకపోవడం వల్లే ఈ పరిస్థితులు వచ్చాయి. ప్రస్తుతం నీట మునిగిన ఇళ్లలోనే వరద బాధితులు బిక్కుబిక్కుమంటూ సాయం కోసం ఎదురుచూస్తున్నారు" అని పవన్ వెల్లడించారు.

# తిలో పాపం..తలో పిడికెడు

## పి.బోనంగిలో కనుమరుగైపోతున్న చెరువులు






పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము పి బోనంగి పంచాయతీలో చెరువులు కనబడలేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. సర్వే నెంబర్ 7/3 లో బాయినా చెరువు ,సర్వేనెంబర్ 17లో గుమ్మడ చెరువు ,సర్వేనెంబర్ 19 లో పెద్దాపు చెరువు లు పూర్తిగా ఆక్రమానికి గురి అయిపోయాయి. కొండ నుండి చెరువుకు వచ్చే గెడ్డలను కూడా కబ్జాదారులు రహదార్లు గాను ఫ్లాట్లుగాను మార్చేసి రియల్టర్లు పబ్బం గడుపుకుంటున్నారు. దీంతో కొండ నుండి వచ్చే నీరు దారి లేక బోనంగి పంచాయతీలో వి ఎల్ ఎన్ పురం గ్రామం పూర్తిగా ముంపు గురవుతుంది అని స్థానిక ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.సర్వే నెంబర్ 7/3 అయితే రియల్టర్స్ అనాధికారక లేఅవుట్ వేసి అమ్మకానికి పెట్టడం కొసమెరుపు. దీంతో ఆ చెరువు చుట్టు పక్కల ఉన్న భూములు తాలూకా రైతులు వ్యవసాయానికి చేయడానికి నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఈ విషయాలపై పలు వార్తా పత్రికల్లో కథనాలు వచ్చిన రెవిన్యూ సిబ్బంది లో స్పందన లేకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లక్షలరూపాయిలు చేతులుమారాయి అని విమర్శలు వినిపిస్తున్నాయి. రియల్టర్లు ఏకమై రెవిన్యూ అదికారులుకు తిలోపాపం తలో పిడికెడు అనే చందాగా చేతులు తడిపారు అనే విమర్శిలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా రెవిన్యూ సిబ్బంది బోనంగి పంచాయతీలో ఉన్నటువంటి చెరువు అన్నింటినీ గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కొరుకుంటున్నారు.అలాగే ప్రధానమంత్రి గ్రామీణ ఉపాధి పథకం కింద చెరువులు తవ్వించి నీరు నిల్వ ఉండేలా చేయాలని గ్రామంలోని రైతులు అందరూ కోరుకుంటున్నారు. చెరువులు కబ్జాపై అర్ ఐ పి.శ్రీలేఖను వివరణ కోరగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం అని అన్నారు.

# అక్రమ తవ్వకాలను నిలిపివేసి ప్రకృతిని కాపాడాలని టీడీపీ నిరసన




భీమునిపట్నం, (విజయభాను న్యూస్) : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం టీడీపీ ఆధ్వర్యంలో ఎర్రమట్టి దెబ్బలు లో నిరసన కార్యక్రమం భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కోరాడ రాజబాబు మాట్లాడుతూ ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేస్తున్నటువంటి రాక్షస పాలనకు నిదర్శనం ఈ కొండలను ఎర్రమట్టి దెబ్బలను చూస్తే అర్థమవుతుందని ఎన్నో ఏళ్లుగా ప్రాధాన్యత పొందిన ఎర్ర మట్టి దెబ్బలు సైతం ఈ భూ బకాసురులు తినేస్తున్నారని వీరి ఆకలికి కొండా గుట్ట తేడా లేదని కొండలను సైతం చెరువులు తలపించే విధంగా తవ్వేస్తున్నారని చెరువులను ఆక్రమిం చేస్తున్నారని ఇది ముమ్మాటికి వినాశనానికి దారితీస్తుందని ప్రకృతిని కాపాడుకున్న నాడే మానవాళి మనుగడకు ఒక అర్థం ఉంటుందని ప్రకృతిని ప్రజలని ఎవరిని విడిచిపెట్టకుండా రాష్ట్రాన్ని ఎన్ని విధాలుగా నాశనం చేయాలో అన్ని విధాల నాశనం చేస్తున్నారని తెలియజేస్తూ అక్రమ తవ్వకాలను నిలిపివేసి ప్రకృతిని కాపాడాలని భీమిలి టి డి పి తరపున ఇంచార్జ్ కోరాడ రాజబాబు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మూడో డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, గోడి అరుణ రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ విశాఖ పార్లమెంట్ సెక్రెటరీ సరగడ అప్పారావు, దాసరి శ్రీనివాస్ , పిట్టా సురేష్ విశాఖ గన్రెడ్డి రమేష్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి సీనియర్ నాయకులు బోయి వెంకటరమణ పద్మనాభం మండల అధ్యక్షులు కోరాడ రమణ నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్, దంతులూరి సిద్ధార్థ వర్మ కనకల అప్పలనాయుడు మారోజు సంజీవ్ కుమార్ గరే గురునాథ్ మరియు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలపై తదుపరి చర్యలు తీసుకునేందుకు పూర్తి సహకారం అందిస్తాము

## పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళ సై



యానాం (విజయభాను న్యూస్): యానాం నియోజక వర్గంలో గత వారం రోజులుగా వరదలు రావడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఇందులో భాగంగా యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ గత వారం రోజులుగా నిరాశ్రయులైన నివాసితులకు నిరంతరం ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నారు. పుదుచ్చేరి సీఎం రంగస్వామి ని కలిసి యానం పరిస్థితులను వివరించి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్.

ఈ నేపథ్యంలో పుదుచ్చేరి సీఎం రంగస్వామి తక్షణఆర్థిక సహాయంగా ప్రతి కుటుంబానికి ఐదు వేల రూపాయలు, 25 కేజీల బియ్యాన్ని తక్షణ సాయం గా రంగస్వామి ప్రకటించి నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై యానం పర్యటించారు. యానం చేరుకున్న ఆమె ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయానికి చేరుకుని వరద సంబంధించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇక్కడ పరిస్థితు గలన్నీ అధ్యయనం చేసి తదుపరి చర్యలు తీసుకునేం దుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ గవర్నర్ తమిళ సై హామీఇచ్చారు.

అనంతరం యానాం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ ఎప్పటికప్పుడు ఇక్కడ పరిస్థితులను పుదుచ్చేరి ప్రభుత్వానికి చేర వేశారని, కేంద్రం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆమె ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి మంత్రులు లక్ష్మీనారాయణ, సాయి శర్వానన్, పుదుచ్చేరి కలెక్టర్ వల్లవన్, ప్రాంతీయ పరిపాలన అధికారి అమన్ శర్మ, ఎస్పీ బాల చంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి

## - మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : నూతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు-నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ హంగులు ఏర్పడ్డాయని, మీ పిల్లల భవితకు బంగారు బాట వేసేందుకు ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చదివిస్తే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని, మండల విద్యాశాఖ అధికారి సిహెచ్. రవీంద్రబాబు అన్నారు. మంగళవారం ఆయన దివ్యదర్శనితో మాట్లాడుతూ, ఎంపీపీ, ఎంయుపీ, జిల్లా పరిషత్, కేజీబీవీ, అంబేద్కర్ గురుకులం, పాఠశాలలో 4481 విద్యార్థిని, విద్యార్థులతో మొత్తంగా 58 పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఈ ఏడాదికి సంబంధించిన పాఠ్యపుస్తకాలతో పాటు, నోట్ పుస్తకాలు, దుస్తులు, బ్యాగులు మొదలగు సామాగ్రిని విద్యార్థులందరికీ అందజేయడం జరిగిందన్నారు. ఈ వసతులు అన్నింటిని తల్లిదండ్రులు తమ పిల్లలు అందిపుచ్చుకునే విధంగా ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలను తలతన్నే రీతిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యా విధానాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అందు వలన మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు పొందాలి అంటే తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించాలన్నారు. జగనన్న అందించిన అమ్మ ఒడి పథకాన్ని పొందవచ్చు అన్నారు.

# గ్రామాలలో దోమల పిచాకరి తక్షణమే చేయండి

## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయ భాను న్యూస్) : గత 15 రోజుల నుండి రాష్ట్రంలో ఒక మోస్తరు నుండి భారీ వర్షం కురుస్తుంది దీని వలన అన్నిచోట్ల వాగులు, గడ్డలు పొంగి పొర్లు పోతుంది. అరకు లోయ మండలము పరిసర ప్రాంతంలో నీళ్లు గుంటలు కాలువలలో డ్రైనేజీలో నీళ్లు నిలువ ఉండ టం వలన చాలా విపరీ తంగా దోమలు ఉండటం వలన అక్కడక్కడ చెత్తాచెదరలు పెరుకుపోయి దుర్వాసనలు వెదజల్లుతుంది దీనివలన. చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు గిరిజన ప్రాంతంలో అనేక రోగాలు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ అతిసార.వంటి రకరకాల వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందికాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భగత్ రామ్ మంగళవారం విలేకరుల కు తెలిపారు దీని దృష్టిలో ఉంచు కుని ప్రభుత్వం వారు గిరిజన ప్రాంతంలో తక్షణమే బ్లీచింగ్ పౌడర్ దోమల పిచ్చకారి మల్లేరియ నివారణ స్ప్రేయింగ్ వంటి.కార్యక్రమాలు తక్షణమే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గిరిజన ప్రజానికానికి ఆరోగ్యము., వైద్యశాఖ మలేరియా డిపార్ట్మెంట్ ప్రభుత్వము పాడేరు ఐటీడీఏ. ప్రాజెక్ట్ అధికారి వారు.బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నాం. అన్నారు ఈ కార్యక్రమంలో డుంబ్రిగుడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తెడబరికి భీమారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్రపోతురాజు జంపరంగి వెంకట బాబు. కిల్లో.ప్రభుదాస్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్లు సర్పంచ్ లు చేతులు మీదుగా అందజేత



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలంలో గల వివిధ గ్రామ పంచాయతీల సచివాలయాల్లో నూతనంగా మంజూరైన వైయస్సార్ పెన్షన్ల ను ఆయా గ్రామాల నాయకులు లబ్ది దారులకు అందజేసారు. వాడచీపురుపల్లి 1,2 సచివాలయాల పరిధిలో 32 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ల మంజూరు పత్రాలను పరవాడ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బూస అప్పలరాజు,ఎంపీటీసి గెడ్డం పుష్ప చంద్రరావుల చేతులమీదగా లబ్ధిదారులకు అందజేసారు.గొర్లివానిపాలెం పంచాయతీలో 20 మంది లబ్ధిదారులకు సర్పంచ్ గొర్లి అమ్మలు గోపి,ఎంపీటీసి గొర్లి వరలక్ష్మి ఎరుకునాయుడు చేతుల మీదగా అందజేసారు. వెన్నెలపాలెం సచివాలయంలో 18 మంది లబ్దిదారులకు సర్పంచ్ వెన్నెల అప్పారావు చేతులమీదగా మంజూరు పత్రాలు అందజేసారు. ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధిలో 14 మంది లబ్దిదారులకు సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు,తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను,కోప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న చేతులమీదగా పెన్సన్ పత్రాలు అందజేసారు.కన్నూరు పంచాయతీ పరిధిలో 18 మంది లబ్దిదారులకు సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణవేణి,ఎంపీటీసి గొల్లవిల్లి శ్రీను,పిఎసియస్ డైరక్టర్ మడక సూరిబాబు చేతులమీదగా పెన్సన్ ప్రోసీడింగ్ పత్రాలను అందజేసారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన పెన్సన్ల రాకతో గ్రామాల్లో పండగ వాతావరణం నెల కుందని,పెన్షన్లతో లబ్దిదారులకు ఏపి సియమ్ జగనన్న భరొసాను కల్పిం చారని అన్నారు.పేదల సంక్షే మమే ప్రభుత్వ లక్ష్యం అని నాయకులు అన్నారు. కొత్తగా మంజూ రైన పెన్సన్లు ఆగస్టు 1 నుంచి లబ్దిదారులకు వాలం టీర్ల ద్వారా అంద జేయ బడతా యని ఈ సంద ర్భంగా నాయ కులు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆయా గ్రామ పంచా యతీల కార్య దర్శులు, వీఆర్వోలు , సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,వార్డు మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.



# సచివాలయంను సందర్శించిన ఎంపీడీఓ



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ఎమ్. జగన్నాధపురం సచివాలయంను ఎంపీడీఓ విజయ లక్ష్మి మంగళవారం సందర్శించి సిబ్బంది పనితీరును పరిశీలించారు. జగనన్న కాలనీ నుండి వైఎస్ఆర్ నగర్ వరకూ విధ్యుత్ సౌకర్యం కల్పించాలని ఎంపిటీసీ రావి నాగలక్ష్మి శోభన్ బాబు ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వర్షాలు కారణంగా కూలిపోయిన హై-స్కూల్ గోడను ఆమె పరిశీ లించారు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు భీముని వెంకటేశ్వ ర్రావు, మాజీ సర్పంచ్ కరెడ్ల సూర్య ప్రకాశ్, వైస్ సర్పంచ్ సేనాపతి వెంకటేష్, హై స్కూల్ చైర్మెన్ గొర్లి శ్రీనువాసరావు,వైసిపి నాయకులు బుధిరెడ్డి బాస్కర్, సురంగల కాశీ, సెక్రటరీ ఫణీంద్ర, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ప్లాస్టిక్ జీవితం

'హరిత వస్త్రాన్ని ధరించి శోభిల్లుచున్న నా పుడమి తల్లిపై నానా/రూప సహితమై కళావిహీనంగా మార్చుచున్నది/ హిమాద్రి మొదలు కుమారి వరకూ వనమూలికా సహిత/ ఆరోగ్యకారక జలధారలను చాప క్రింద నీరు వలే ప్రవేశించి తన దురాక్రమణతో/ కలుషితం చేయుచున్నది... ప్లాస్టిక్ భూతం' అంటాడో కవి. ప్రపంచవ్యాప్తంగా మానవాళి నిత్యజీవితంలో భాగంగా మారిన ప్లాస్టిక్... పర్యావరణానికి పెను సవాలుగా మారింది. ఒకసారి వాడి పారేసే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్ వ్యర్థాలు కొండలా పేరుకు పోతున్నాయి. మనం నిత్యం పడేసే వ్యర్థాల్లో ప్లాస్టిక్ వాటా 10 శాతం. ప్లాస్టిక్ మోజులో పడి మానవాళి నష్టపోతోంది. దేశంలో ప్రతి రోజూ 25 వేల టన్నుల కంటే ఎక్కువగా చెత్త ఉత్పత్తి అవుతోంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ప్రకారం... భారత్‌లో ఏటా 56 లక్షల టన్నుల చెత్త పోగు పడుతోంది. గత పదేళ్లలో మనం ఉత్పత్తి చేసిన ప్లాస్టిక్ గత శతాబ్దమంతా వాడిన దానికంటే ఎక్కువ. ఇలా వాడి పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు నాశనం కాకుండా నిల్వ ఉండి, కాలుష్యానికి కారణమౌతున్నాయి.

ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మిళిత పదార్థం. దీంతో అనేక వస్తువులు తయారు చేయవచ్చు. ఇవి అందంగాను, రంగురంగులతో వుండి అత్యంత చౌకగా వుండటంతో ప్లాస్టిక్ ప్రపంచ వ్యాప్తంగా బాగా ప్రచారంలోకి వచ్చింది. 'ధనస్వామ్యపు విలువలకు, దారిద్ర్యపు బతుకులకు- నాగుపాములా వెంట పడుతుంది, అధికారం, ధనం గవ్వలకు దాసోహమై, ప్లాస్టిక్ భూతం ప్రేమ పరుగులు తీస్తుంది' అంటూ నేడు ప్రపంచమంతా ప్లాస్టిక్ మాయలో పడిపోయిందని చెబుతాడో కవి. దీని వ్యర్థాల వల్ల మానవాళికి కలిగే ముప్పు అంతా ఇంతా కాదు. బెంగాల్‌కు చెందిన హీరా షేక్ అనే మహిళ గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. అది క్రమేపీ పెరుగుతూ తీవ్రం కావడంతో స్థానిక ఆస్పత్రికి వెళ్లింది. డాక్టర్లు ఆ మహిళకు స్కానింగ్ చేయగా, రిపోర్ట్స్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఆమె పొట్టలో నుంచి 100 గ్రాముల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఇదొక తాజా ఉదాహరణ మాత్రమే. సముద్రాల్లోని జలచరాలు ప్లాస్టిక్ తినడం ద్వారా అసంఖ్యాకంగా చని పోతున్నాయి. పెంపుడు జంతువులను సైతం ప్లాస్టిక్ భూతం వదల్లేదు. ప్రపంచవ్యాప్తంగా 50 శాతం పాస్టిక్ ఉత్పత్తులు ఒకసారి వాడి పారేయదగ్గవే. ఈ తరహా ప్లాస్టిక్ పర్యావరణానికి హాని కారకమవుతోంది. వీటిని నిషేధించకపోతే 2050 నాటికి భూగోళంపై జీవజాతులకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఐక్యరాజ్యసమితి అయిదేళ్లుగా హెచ్చరిస్తోంది. ఇప్పటికే కెన్యా ఇలాంటి ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తోంది. థాయ్ లాండ్, రువాండా తదితర దేశాలు అదే బాటన సాగుతున్నాయి. ఈ క్రమంలో ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్‌ను జులై 1 నుంచి భారత ప్రభుత్వం నిషేధించింది.

శాసనాలు, ప్రకటనలతో మాత్రమే మార్పు రాదు. వీటిని అమలు చేయాలంటే సవివరమైన, వాస్తవికమైన, ఆచరించదగిన ప్రణాళికలు కావాలి. 2022 కల్లా ప్లాస్టిక్ వాడకాన్ని అంతమొందిస్తామని ప్రధానమంత్రి మోడీ 2018లో ప్రకటించారు. ఈ ప్రకటన నాటకీయమైనదే తప్ప లక్ష్య సాధనకు ఆలోచించి చేసింది కాదని తేటతెల్లం అవుతోంది. ప్రకటనలకే పరిమితం కాకుండా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ముందుగా హానికరమైన ప్లాస్టిక్ ఉత్పత్తులను పరిశ్రమల వద్దే నిలువరించాలి. అలా కాకుండా విచ్చలవిడిగా ప్రజల మీదికి వదిలేసి... మీరు వాడ కండని చెప్పటం సమంజసం కాదు. అదే సమయంలో ప్రజలు కూడా ఈ ప్లాస్టిక్ జీవితం నుంచి బయట పడేందుకు పూనిక తీసుకోవాలి. 250 గ్రాములుండే సెల్‌ఫోన్‌ను జేబులో పెట్టుకు మోస్తున్నాం. సుమారు 30 గ్రాముల లోపే వుండే గుడ్డ సంచిని ఎందుకు మోయలేకపోతున్నాం. ఇంటి నుంచే పేపర్ సంచి గాని, గుడ్డ సంచి గాని, జనపనార సంచి గాని తీసుకెళ్లాలి. ప్లాస్టిక్ గ్లాసులకు బదులు స్టీలు, గాజు గ్లాసులు, ప్లాస్టిక్ విస్తర్లకు బదులు ఆకులతో చేసిన విస్తర్లు, ఫ్లెక్సీలకు బదులు గుడ్డతో చేసిన బ్యానర్లను వాడొచ్చు. పాఠశాల నుంచి ప్రధాని వరకు ప్లాస్టిక్ లేని జీవితం కోసం కృషి చేయాలి. అప్పుడే భూగోళాన్ని పర్యావరణ హితంగా మార్చగల్గుతాం. ప్లాస్టిక్ లేని భూమిని తయారు చేసుకుందాం. రేపటి తరాల భవిష్యత్తుకు బాటలు వేద్దాం. ప్లాస్టిక్ సంచులకు 'నో' చెబుదాం.

# ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఒలింపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



విశాఖ సిటీ (విజయభాను న్యూస్): ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్(ఐ.ఎన్.టీ.ఎస్.ఓ) ఒలింపియాడ్ లో స్థానిక ఆశీల్ మెట్ట-3 సిబిఎస్ఈ పాఠశాల విద్యార్థులు లెవెల్-2పరీక్ష లో మొత్తం 181 మంది ఘనవిజయాన్ని సొంతం చేసుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులలో ఎమ్.వేదాంత్(గ్రాండ్ ప్రైజ్ ల్యాప్ టాప్) సొంతం చేసుకున్నాడు.కె.తీర్థమయా లక్ష్మీ (ద్వితీయ బహుమతి),డి.ఎస్.ఎస్.అరవింద్,పి.జ్యోస్న (నాల్గవ బహుమతి),ఆర్యన్ సింగ్(5వ బహుమతి),15 మంది ప్రత్యేక బహుమతులు సాధించారు.103 మంది స్వర్ణ పతకాలు,58 మంది ప్రశంసా పత్రాలు పొందారని పాఠశాల ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఒలింపియాడ్ పరీక్షల నిర్వహణ పోటీ పరీక్షలకు మంచి పునాది వంటిదని, విద్యార్థులు భవిష్యత్ లో ఎదుర్కొనే వివిధ పోటీపరీక్షలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, భయాన్ని దూరంచేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎమ్ ఎం.వి.సురేష్ విద్యార్థులను అభినందించారు. విశాఖ రీజినల్ ఇంచార్జ్ వై. ఆశి బాబు,జోనల్ అకడమిక్ కో- ఆర్డినేటర్ ఎల్ .రాజేష్,డీన్ రామారావు, సి-ఇన్చార్జ్ శ్రీను తదితర ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.



## ఏపీలో నాలుగు సమీకృత పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి అభిమ్ పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు సమీకృత పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు (ఐపీహెచ్‌ఎల్) ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు. రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ పథకం కింద దేశంలోని 730 జిల్లాల్లో వైద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు సమీకృత ప్రజారోగ్య లేబరేటరీలను నెలకొల్పుతున్నట్లు ఆమె చెప్పారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో మొదటి ఐపీహెచ్‌ఎల్ ఏర్పాటుకు 2021-22 ఆర్థిక సంవత్సరంలో, మరో మూడు ల్యాబ్‌ల ఏర్పాటుకు ఈ ఆర్థిక సంవత్సరంలో పాలనాపరమైన అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. జాతీయ, ప్రాంతీయ స్థాయిలలో అంటువ్యాధులపై కచ్చితమైన సమాచారాన్ని అందించే సర్వైలెన్స్ వ్యవస్థ ఏర్పాటు ఐపీహెచ్‌ఎల్ ఏర్పాటు ప్రధాన లక్ష్యం. ఈ లాబ్‌ల ద్వారా అందే సమాచారం, డేటా ఆధారంగా ప్రజారోగ్యానికి ఏర్పడే ముప్పును ముందుగానే గుర్తించడం, సమర్ధంగా ఎదుర్కొనేందుకు ఆయా ప్రభుత్వాలు విధాన నిర్ణయాలు తీసుకునే వీలు కలుగుతుందని మంత్రి తెలిపారు. మైక్రోబయాలజీ, హెమటాలజీ, క్లినికల్ బయోకెమిస్ట్రీ, క్లినికల్ పాథాలజీ, సైటాలజీ, మాలిక్యులర్ బయాలజీ వంటి సేవలను సమీకృతంగా ఈ లాబ్‌లలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

**జీఎస్టీ వసూళ్ళలో 37 శాతం వృద్ధి**

న్యూఢిల్లీ: ఇటీవల కాలంలో జీఎస్టీ వసూళ్ళలో గణనీయమైన వృద్ధి నమోదవుతున్నట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ 2022-23 తొలి త్రైమాసికంలో జీఎస్టీ వసూళ్ళు సగటున నెలకు 1.51 లక్షల కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన జీఎస్టీ వసూళ్ళతో పోల్చుకుంటే 37 శాతం వసూళ్ళు పెరిగాయని చెప్పారు. జీఎస్టీ నష్టపరిహారం చెల్లింపును మరో అయిదేళ్ళపాటు పొడిగించాలన్న వివిధ రాష్ట్రాల డిమాండ్‌పై ఇటీవల జరిగిన జీఎస్టీ కౌన్సిల్ ఏం నిర్ణయించింది అన్న ప్రశ్నకు మంత్రి నేరుగా సమాధానం చెప్పకుండా జీఎస్టీ నష్టపరిహారం చెల్లింపును మరో అయిదేళ్ళపాటు కొనసాగించాలని జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కొన్ని రాష్ట్రాలు కోరిన మాట వాస్తవమేనని మంత్రి అంగీకరిస్తూ జీఎస్టీ చట్టం అమలులోకి వచ్చినప్పటి నుంచి అయిదేళ్ళపాటు రాష్ట్రాలకు నష్టపరిహారం చెల్లించే రాజ్యాంగపరమైన హామీకి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

## సమయం

### మంచి మాట

మంచి మాట మహాత్ముల లక్షణం
మంచిగా మాట్లాడు, ప్రేమతో మాట్లాడు
సహృదయంతో, ఓదార్పునిస్తూ మాట్లాడు
చల్లని వెన్నెలలా
స్వాంతన కలిగించే మందులా
గిలిగింతలు పెట్టి తొలకరి జల్లులా
ప్రేమగా, ఆనందంగా
పరులకు సంతోషానిచ్చే విధంగా
మన పలుకులు వుండాలి
పదునైన ఆయుధంతో
తుట్లు పొడిచేలా వచ్చే మాటలు
వినాశ హేతువు, విధ్వంస కారకం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : ఆషాఢ ; తిథి : సప్తమి ప.12.25; రేవతి సా.6.07; ఉ.వ.6.02ల 7.39.

బుధవారం 20-07-2022

**a మేషం :** పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదా వకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు.

**b వృషభం :** కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు.

**c మిథునం :** బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు.

**d కర్కాటకం:** వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి.

**e సింహం :** విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవుతుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనించండి.

**f కన్య :** పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవుతుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం.

**g తుల :** ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి.

**h వృశ్చికం :** పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు.

**i ధనుస్సు :** రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులకు, ప్రముఖులకు శుభాకాంక్షలు అందజేస్తారు. టెక్నికల్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్, రంగాల్లో వారికి ఒత్తిడి తప్పదు.

**j మకరం :** ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబడటం కష్టమే.

**k కుంభం :** విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుకలలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం.

**L మీనం :** విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చి ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉపాధ్యాయులు పైఅధికారులతో సంభాషించి నపుడు మెళకువ అవసరం.

# మన భూగోళాన్ని మనమే కాపాడుకుందాం

- పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ని తరిమికొడదాం
- ప్రొఫెసర్ వి బాల మోహన్ దాస్, విశ్రాంతి ఉప కులపతి, నాగార్జున యూనివర్సిటీ






విశాఖపట్నం (విజయభాను న్యూస్): మన భూగోళాన్ని మనమే కాపాడుకుందాం.పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ని తరిమికొడదాం అని నాగార్జున యూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి ప్రొఫెసర్ వి బాల మోహన్ దాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం విశాఖ నగరంలో కే డి పి ఎం హై స్కూల్ , ఏఎస్ రాజా ఉమెన్స్ కాలేజ్ లలో గ్రీన్ క్లైమేట్ టీం నిర్వహించిన మన భూగోళం ని మనమే కాపాడుకుందాం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ప్రతి విద్యార్థి ఆడి వదిలేసే ప్లాస్టిక్ వ్యతిరేకంగా ప్రచారం చేయాలని పనిచేయాలని కోరారు. శాస్త్రవేత్తల పరిశోధన ప్రకారం ఇప్పటివరకు ఒక్క భూగోళం మీద మాత్రమే జీవరాశి ఉంది. సమస్త జీవరాశిలో మానవుడు కూడా ఒక భాగమే దీనిని మనం అంతా గుర్తించాలి. ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ ప్రపంచానికి చాలా పెద్ద భారంగా మారింది. మనం విడుదల చేస్తున్న కాలుష్యం, కర్బన ఉద్గారాలు శీతోష్ణస్థితి వేడెక్కడానికి అకాల వర్షాలకు, ఎడారీకరణ కు కారణం అవుతున్నాయి. దీనిని దృష్టిలో లోనికి తీసుకొని మన భూగోళంని మనమే పరిరక్షించుకోవాలి. సమస్త జీవరాశి జీవించేందుకు అనువుగా తయారు చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి. సమస్త జీవరాశిలో ఏ జీవి అంతరించినా దాని ప్రభావం మానవాళి మీదే పడుతుంది అందుకే మనమంతా పర్యావరణ పరిరక్షణకు నిరంతరంగా కృషి చేయాలి.విశ్రాంత డిప్యూటీ తహసిల్దార్ తిరునగరి సాయి ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొని ఉన్న పర్యావరణ పరిస్థితులను దృష్టిలో వేసుకొని మన గాలిని, నీటిని, ఆహారాన్ని, భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీదే ఉంది అన్నారు. దీనిని దృష్టిలో నికి తీసుకొని గ్రీన్ క్లైమేట్ టీం అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రభుత్వం ఫ్లెక్సీ బ్యానర్ లు, పదహారు రకాల ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ ను నిషేధించింది అన్నారు. ప్రతి ఒక్కరూ దీన్ని దృష్టిలోనికి తీసుకొని గుడ్డ సంచులు వినియోగించాలని, ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు అని కోరారు.

ఏ ఎస్ రాజా కళాశాల ప్రిన్సిపాల్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచానికి పెనుముప్పుగా మారిన ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ ను మనమంతా వినియోగించరాదని, ఎవరో వినియోగించకుండా అవసరమైన ప్రచారాన్ని తమ విద్యార్థులు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి పర్యావరణ హిత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.కే డి పి స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుమతి భాయ్ మాట్లాడుతూ తమ విద్యార్థులు అందరికీ ఇటీవలే గుడ్డ సంచులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి తాము సైతం అని తమ విద్యార్థులు కృషి చేస్తున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి లక్ష్యం గా ఉండాలని పేర్కొన్నారు గేమ్ అంబులెన్స్ లో గ్రీన్ క్లైమేట్ టీం ప్రవహిస్తున్న హరిత అవగాహన ప్రచారం అద్భుతంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం కార్యదర్శి జే వి రత్నం, గ్రీన్ వాలంటీర్స్ చంద్రిక , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



దేవరాపల్లి (విజయభాను న్యూస్): మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు అన్నారు. గ్రామ సచివాలయం 2 లో మంగళవారం ఆమె అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభలో సచివాలయ ఉద్యోగులు శాఖల వారీగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. సచివాలయంలో సేవలను వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ హక్కుల ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి కె వి రమణ మాట్లాడుతూ గ్రామసభ ప్రజల హక్కు అని వారి సమస్యలను తెలుసుకొని పంచాయతీలో తీర్మానం చేసి ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించిన హక్కులను ప్రజలకు వివరించాలన్నారు. గాంధీజీ అంబేద్కర్ కన్న కలలను ప్రతి ఒక్కరు నిజం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, విఆర్వోలు నాగేశ్వరరావు, నూకరాజు, పంచాయతీ వార్డు సభ్యులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం మాజీ డైరెక్టర్ మృతి



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : చింతలపూడి మాజీ మునసబు రంగసింగి పిన్నయ్యదొర(92) సోమవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. చింతలపూడి పంచాయతీలో సుమారు 14 గ్రామాలకు 1958 నుంచి 1984 వరకు మునసబు సేవలందించారు. తామరబ్బ శివారు కొండకోడాబు గ్రామంలో పిన్నయ్యదొర అంత్యక్రియలు మంగళవారం జరిగాయి. ఆయన మృతిదేహానికి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, తామరబ్బ సర్పంచ్ టోకూరు రామకృష్ణ, మాజీ సర్పంచ్ అప్పన్నదొర, తదితర నాయకులు, ఉపాధ్యాయులు, శ్రద్ధాంజలి ఘటించారు.

# ఐకమత్యంతోనే సాధించగలం

## - పీఎంపీ అసోసియేషన్ కేంద్ర యాక్షన్ కమిటీ చైర్మన్ వీబీటీ రాజు



విజయవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్య సంఘాల నాయకుల(పీఎంపీ, ఆర్ఎంపీ, బీఎంపీ,సీపీ) సమన్వయ సమాలోచన సమావేశం మంగళవారం విజయవాడ ప్రెస్ క్లబ్ నందు ది.పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెంట్రల్ యాక్షన్ కమిటీ చైర్మన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వీబీటీ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామీణ వైద్య సంఘాలు ఐకమత్యంగా కలిసి ఉంటేనే ప్రభుత్వ గుర్తింపు పొందగలమని అన్నారు. గ్రామీణ వైద్యులంతా ఒకే మాట ఓకే బాటగా నడవాలని,సామాజికంగా ప్రాథమికంగా వైద్య సహాయకులు మాత్రమే పీఎంపీ, ఆర్ఎంపీ లని,గ్రామీణ వైద్యులందరూ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా, ఆరోగ్య అవగాహన సదస్సుల ద్వారా,ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా,వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులు ద్వారా గ్రామీణ వైద్య వ్యవస్థ ఆవశ్యకతను, పటిష్టతను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి విజయ భాస్కర రెడ్డి పీఎంపీ,ఆర్ఎంపీ రాష్ట్ర నాయకులు గణపతిరావు,జి.కృష్ణ మూర్తి, ఎన్.జయ సూర్య, ఎమ్ఎన్ రాజు, సత్తార్, తోరాటి. ప్రభాకరరావు, ఎన్. వేణుగోపాల్, బళ్ళా. శ్రీనివాసరావు, వి రవి, దామోదరరెడ్డి,ఇమామ్ సాహెబ్, ఎస్కే ఖాజావలి, బట్టు. బాలాజీ, నాగేశ్వరరావు, సురేష్ బాబు, పరమేశ్వరరావు, ఎమ్ జయ రామ్, రహమాన్ ఖాన్,సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ డిఏ ద్వారా

# రైతులకు తార్పన్లు పంపిణీ



అనంతగిరి, విజయభాను న్యూస్ : మంగళవారం అనంతగి మండలం భీం పోలు పంచాయతీ సచివాలయ పరిధిలో పాడేరు ఐటిడిఏ ఆర్టికల్చర్

నుంచి తార్పన్లు వచ్చినందున కార్య క్రమానికి స్థానిక ఎంపిటిసి. శిరగం అశోక్ కుమార్ అలాగే వైస్ సర్పంచ్ మామిడి. అప్పలకొండ 8వ వార్డ్ మెంబెర్ జె.శ్రీనివాస్ రావు

అలాగే ఆర్టికల్ అసిస్టెంట్ శివ శంకర్ సచివాలయ వాలంటీర్లు వై యస్ ఆర్ సి పి కార్య కర్తలు ఎం .రాజు కుమార్ ఎం.వెంకట్ 18 మంది రైతులకు తార్పన్లు పంపిణీ కార్యక్రమం లో పాల్గోనడం జరిగింది.

# కుంచమాంబ అమ్మవారిని దర్శించుకున్న కోరాడ రాజబాబు


భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి మండలం రేఖవానిపాలెం గ్రామంలో కుంచమాంబ అమ్మవారి ఉత్సవాల్లో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో

భీమిలి రూరల్ పార్టీ ప్రెసిడెంట్, పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డిఏఎన్ రాజు, నియోజకవర్గ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు యరబాల అనీల్ ప్రసాద్, భీమిలి మాజీ ఎంపీపీ యరబాల కృష్ణవేణి, భీమిలి రూరల్ మండలం నాయకులు పాల్గొన్నారు.

# పథకాలు అమలులో ప్రజలకు జవాబుదారీగా మెలగాలి

## దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త గండి బాబ్జీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 27వ వార్డ్ పరిధి ద్వారాకనగర్ 6వ లైన్లో 1086145 సచివాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త గండి బాబ్జీ పర్యవేక్షణలో 27వ వార్డ్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న " నవరత్నాలు " పథకాలు అమలు తీరును ప్రశ్నిస్తూ సచివాలయాలు వారీగా లబ్ధిదారులు యొక్క జాబితాను సమాచార హక్కు చట్టం ప్రకారం కోరుతూ వినతులు సమర్పిం చడం జరిగింది. ఈ సందర్భంగా గండి బాబ్జీ మాట్లాడుతూ సచివాలయంలో నవరత్నాలు కోసం అర్జీలు పెట్టుకున్న అనేక మంది అర్హులు అర్హత సాధించకపోవడానికి గల ఖచ్చితమైన కారణాలు తెలియక ఇబ్బంది పడుతున్నారు అని, అర్హులకు కూడా కొన్ని సచివాలయాల్లో పథకాలు అమలు తీరులో చాలా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపణలు ఎక్కువ రావటంతో ఆర్టీఐ వినతులు పెట్టాల్సిన అవసరం వచ్చిందని తగిన సమయంలో తప్పక సమాచారం ఇస్తారు అని ఆశిస్తుయున్నామని కొన్ని సచివాలయాల్లో జవాబుదారీతనం లేక అర్జీలు తీసుకునే పరిస్థితిలో కూడా లేరు అని ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా పథకాలు అమలులో ప్రజలకు జవాబుదారిగా మెలగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, వార్డ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శివప్రసాద్, పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి పీ.వీ.రమణారావు, బూత్ ఇంఛార్జీలు పొలారావు, సత్తిరాజు, కోరాడ రమణ, మజ్జి వెంకట సత్యనారాయణ, సూరి బాబు, గుర్రాచారి, ఆశిష్ , నాగేంద్ర రెడ్డి, తొనంగి వెంకటరెడ్డి, సుజాత, సత్యవతి, అచ్చియ్యమ్మ, ప్రసాద్, నవీన్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులో పాఠశాలల బంద్ విజయవంతం





అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు : ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ పిలుపు మేరకు పాడేరులో బంద్ విజయవంతం జరిగింది పాడేరులో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో విద్యార్థులు స్వచ్చందంగా తరగతులు బహిష్కరించి విద్యార్థులు బంద్ లో పాల్గొన్నారు ఈ సందర్బంగా ఏబీవీపీ కళమంచ్ విభాగ్ కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అల్లంగి మహేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్య రంగ సమస్యలు పరిష్కరించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభించి 15రోజులు అవుతున్న విద్యార్థులకు యూనిపామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించక పోవడం దారుణమైన విషయం అని వారు అన్నారు. **డిమాండ్స్**:-

1.రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల స్కూల్స్ విలీనాన్ని ఆపివేయాలి జీవో 117 వెంటనే రద్దు చేయాలి.

2.ప్రయివేట్, కార్పొరేట్, పాఠశాలలో జరుగుతున్న పీజుల దోపిడీని అరికట్టాలి పీజుల నియంత్రణ చట్టంని తీసుకురావాలి. 3.నాడు నేడు పేరుతో పాఠశాలల పనుల్లో జరుగుతున్న అవినీతిపై న్యాయ విచారణ జరపాలి4.ప్రభుత్వ పాఠశాలలో అందరికి పాఠ్య పుస్తకాలు యూనిపామ్ త్వరతగిన అందించాలి. 5.డిఎస్సి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1:30 నిష్పత్తిలో ఖాళీగా ఉన్న 24 వేలకు పైగా టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చెయ్యాలి. 6.పాఠశాలలో డిఎస్సి ద్వారా ఉపాధ్యాయ రిక్రూట్మెంట్ నిర్వహించాలి.పైన తెలిపిన డిమాండ్స్ ని వెంటనే పరిష్కరించాలి లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమాలు చేపడతామని వారు ప్రభుత్వనికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యవర్గ సభ్యులు బిసాయి కామరాజు, కిల్లో మోహన్ దాస్, పాడేరు డిగ్రీ కళాశాల అధ్యక్షులు కిముడు మల్లేష్, విద్యార్థి పరిషత్ కార్యకర్తలు బాబురావు, బుజ్జిబాబు, వంశీ, నారాయణ పాల్గొన్నారు.

# రైతు పక్షాన్న అండగా నిలబడింది వైసీపీ పార్టీనే...

## సర్పంచ్ లు ఫోరం మాజీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి, మార్కెట్ యార్డు డైరెక్టర్, కొర్ర సూర్యనారాయణ

అనంతగిరి, విజయభాను న్యూస్, గిరిజన రైతులకు అండగా నిలబడిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది వైఎస్ఆర్ సీపీ పార్టీ నే అని, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని వీరు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... మండలంలోని బీంపోలు పంచాయితీ తరమనువలస గ్రామనికి చెందిన కొర్ర పొతయ్య సర్వే నంబర్ 15/2లో గల 5 ఎకరాల భూమిని, అదే పంచాయతీకి చెందిన గిరినేతరుడైన వీరమల్ల ఈశ్వర రావు, 3 ఎకరాల భూమిని అన్యాయంగా రిజిస్ట్రేషన్ చేయించుకొన్నాడని, గిరిజన రైతుకు న్యాయం చేయాలని, వైసీపీ పార్టీ అండగా నిలబడిందన్నారు. గిరిజన రైతుకు అండగా నిలబడడం తప్పా? అందుకేనా ఇతర



మోసపోయిన గిరిజనరైతు పోతయ్య కుటుంబం




సర్పంచ్ లంబోదరం మాజీ అధ్యక్షుడు,రేగబోయిన స్వామి, మార్కెట్ యార్డు డైరెక్టర్, కొర్రసూర్యనారాయణ,మధుసూధన్ తదితరులు

పార్టీలకు చెందిన నాయకులు తమపై వ్యక్తిగత దూషణలు పాల్పడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. మాపై దూషణలు చేసే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలని, ఇక్కడ అన్యాయం జరిగింది గిరిజనుడకని, సాటి గిరిజనుడికి అన్యాయం జరిగితే మన గిరిజన నాయకులు నోరు మెదపకపోవడం ఆంతర్యం ఏమిటని, లక్షల్లో విలువ చేసే భూములను, గిరిజన అమాయకత్వాన్ని ఆస రాగా చేసుకుని గిరిజనేతరులు కోట్లకు పడగలెత్తుతున్నారని, దీనిపై గిరిజన నాయకులు ఆలోచించాలని, నాన్ షెడ్యూల్ ఐదు పంచాయతీలపై అధికారులు దృష్టి సారించి, గిరిజనులకు న్యాయం చేయాలని, కొర్ర పొతయ్య కు న్యాయం జరిగే వరకు వైసీపీ పార్టీ తరుపున అండగా నిలబడతామని, గిరిజన ప్రజలకు ఏపార్టీ వారు ఏమి చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా మాపై తప్పుడు ఆలోపణలు మాను కొని, గిరిజన రైతు కుటుంబాని కి అండగా నిలబడా లని హితవు పలికారు.

# మండలానికి 262 నూతన పెన్షన్లు మంజూరు

## ఎంపిడిఒ హేమసుందర్‌రావు వెల్లడి



పరవాడ (విజయభాను న్యూస్) : వైయస్ అర్ పెన్షన్ కానుకలో బాగంగా పరవాడ మండలానికి మొత్తం మీద 262నూతనంగా వివిధ రకాల పెన్షన్లు మంజూరు అయ్యాయి అని పరవాడ ఎంపిడిఒ హేమసుందర్ రావు వెల్లడించారు. మంగళవారం అయన స్థానిక విలేఖర్లుతో మాట్లడుతూ పరవాడ మండలము ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయితీకి14,పెదముషిడివాడ పంచాయితీకి33, వాడచీపురుపల్లి టు 7,పరవాడ ఒన్ 20,వెన్నలపాలెం 15,రావాడ19,వాడచీపురుపల్లి ఒన్ 25,నాయుడుపాలెం 21,గొర్లివానిపాలెం 21, పరవాడ టు7,తాణాంటు5, కలపాక25, కన్నూరు 18, తాణాం ఒన్ 32 తధితర గ్రామాల్లో లబ్ధిదారులు అందరికీ నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయి అని అన్నారు. వీరికి అగష్టు ఒకటో తేదిన డబ్బులు చెల్లింపు జరుగుతుంది అని తెలిపారు. ఇంకా ఎవరైనా పెన్షన్లుకు అర్హులు ఏవరైనా ఉంటే సంబందిత సచివాలయంలో అప్లై చేసుకోవాలానీ ఈ సందర్భంగా ఎంపిడిఒ హేమ సుందర్ రావు కోరారు.

# శిథిలావస్థకు చేరిన పీ గొందురు అంగన్వాడి కేంద్రం

# భయాందోళనల మధ్య తల్లిదండ్రులు

## - తక్షణమే నూతన భవనం ఏర్పాటు చేయాలని

## - ఉద్యోగ సాధన సమితి అధ్యక్షులు కర్జ వైకుమార్ డిమాండ్



అల్లూరి సీతారామరాజు జిల్లా. విజయభాను.పాడేరు మండలం పరిధిలో గల సాక్షాత్తు జిల్లా కేంద్రం నడిబొడ్డులో ఉన్న పీ గొందూరు గ్రామంలో గల అంగన్వాడి కేంద్రం గత కొంతకాలం నుండి శిథిలావస్థకు చేరి రోజురోజుకు పెచ్చులు ఊడి పడిపోతుందడంతో ఏ సమయంలో ఏం జరుగుతుందో అనే భయాందోళనలో ఇటు తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్ జనపరెడ్డి భారత లక్ష్మి, అంగన్వాడీ ఆయా శాస్మెల్లి చిన్నారి, ఆందోళన చెందుతున్నారు. ఈ అంగన్వాడి సెంటర్ పరిధిలో సుమారు 20 మంది పిల్లలతో రోజు కలకలలాడే ఈ భవననికి చూసి తల్లిదండ్రులు పిల్లలకు పంపించలో లేదో తెలియని పరిస్థితిలో ఉన్నప్పటికీ కూడా తప్పని పరిస్థితుల్లో పంపించాల్సి వస్తుంది. ఒకవైపు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు అని తెలిసి అంగన్వాడీ సిబ్బంది ఈ భవనంలో పిల్లలకు ఆట పాటలు నేర్పించడం మంచిది కాదు అనేసి భవనం పక్కన ప్రత్యామ్నాయం కింద ఒక చిన్న రేకుల షెడ్డు ఏర్పాటు చేసి అందులో పిల్లలకు ఆట పాటలు నేర్పించే పరిస్థితి నెలకొంది, ఇక్కడ నిత్యం పాములు తిరిగే ఏరియా కావడంతో ఈ షెడ్డులో చూస్తే ఏ సమయం లో ఏ పాము వస్తుందో తెలియని పరిస్థితి కనిపిస్తున్నాయి. సాక్షాత్తు జిల్లా కేంద్రంలో ఉన్న అంగన్వాడీ భవనాలు ఇలా ఉంటే మారుమూల ప్రాంతంలో ఉన్నటువంటి భవనాలపై పట్టించుకునే పరిస్థితి ఈ రాజకీయ నాయకులకు గాని అధికారులకు గాని వస్తుందా అని ఆవేదన చెందుతున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగాక ముందే ప్రభుత్వం ప్రత్యేకమైన భవాని ఏర్పాటు చేయాలని ఉద్యోగ సాధన సమితి అధ్యక్షులు వై కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది మొదలైనవారు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా రామ్మూర్తి జన్మదిన వేడుకలు



అనకాపల్లి విజయభాను న్యూస్ : ప్రముఖ వైద్యులు డాక్టర్ జి రామ్మూర్తి జన్మదిన వేడుకలు యువ నాయకుడు.. ఉగ్గినఅప్పారావు, ఆధ్వర్యంలో గాంధీనగర్ సత్యసాయి ట్రస్ట్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. జి రామ్మూర్తి తనయుడు డాక్టర్ చందు కేక్ కటింగ్ చేయగా ఈ యేక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. అనకాపల్లి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి గైపూరి రాజు, విచ్చేసారు.

మరియు డాక్టర్ జి రామ్మూర్తి స్విమ్మింగ్ స్నేహ బృందం సభ్యులు.

.పీలా శ్రీను, గొర్లి చిన్న, మల్ల రాంజీ, ఏసీబీ కృష్ణమోహన్, దాడి శ్రీను, మడగల దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

### లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి 20 ఏళ్ళు జైలుశిక్ష, జరిమానా

# కన్న తండ్రే కామాంధుడు



విశాఖ క్రైం (విజయభాను న్యూస్) : కన్నతండ్రి కాలయముడు. కన్న కూతురిపై లైంగిక దాడి చేశాడు. చిన్నారి బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి 20 ఏళ్ళు జైలు శిక్ష, వందరూపాయలు జరిమాన విధిస్తూ నగరలోని పోక్సో కేసుల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. పోక్సో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూర్ కరణం కృష్ణ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు మత్స్యకొండ (35) ఉమ్మడి విశాఖ జిల్లా (ప్రస్తుతం ఎఎస్ఆర్ జిల్లా) చింతపల్లి మండలం, చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బౌడ గ్రామం. చిన్నారి కూడా అదే గ్రామానికి చెందినది. స్థానిక ఉన్నత పాఠశాలలో చదువుకుంటోంది. బాలిక తండ్రి నేరం జరగడానికి 20 ఏళ్ళ ముందు నుంచి ప్రతి శని, ఆదివారాల్లో ఆమె ఉంటున్న వసతి గృహానికి వెళ్ళేవాడు. చిన్నారిని ఇంటికి తీసుకు వెళ్ళేందుకు వచ్చానని చెప్పాడు. బాలికను నిర్జన ప్రదేశానికి తీసుకువెళ్ళి బలవంతంగా లైంగిక దాడి చేసేవాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించేవాడు. భయంతో బాలిక తండ్రి తనపై చేసిన దారుణ కృత్యాన్ని ఎవ్వరికి చెప్పలేదు. ఈ నేపథ్యంలో 2019 సెప్టెంబర్ 30వతేదీకి ముందు చిన్నారి వినాయక చవితి సెలవులకు ఇంటికి వచ్చింది. సెప్టెంబర్ 30 ఉదయం 11 గంటల ప్రాంతంలో మానవ మృగం తండ్రి రూపంలో మళ్ళీ బాలికను నగ్నంగా చేసి లైంగిక దాడి చేశాడు. ఈ దృశ్యాన్ని బాలిక తల్లి (నిందితుని భార్య) కళ్ళారా చూసింది. విషయాన్ని స్థానిక పెద్దల ద్వారా చింతపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి డిప్యూటీ సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ ఎస్.సతీష్‌కుమార్ కేసు దర్యాప్తు చేసి నిందితునిపై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 376, పోక్సో చట్టం (బాలలపై లైంగిక దాడి నిరోధక చట్టం) 3, 4 సెక్షన్ల కింద నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. నేరం రుజవు కావడంతో న్యాయమూర్తి నిందితునికి 20 ఏళ్ళ జైలు శిక్ష, జరిమానా విధించాడు.

# పోలవరం ఎత్తుపై కొత్త వివాదాన్ని సృష్టించొద్దు

అమరావతి: పోలవరం ఎత్తుపై కొత్త వివాదాన్ని సృష్టించొద్దని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పోలవరంతోనే భద్రాచలం మునిగిపోయిందనడం కరెక్ట్ కాదని సూచించారు. 45.72 మీటర్ల ఎత్తు వరకు కేంద్రం అనుమతులు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. అన్ని అంశాలు పరిశీలించాకే పోలవరానికి అనుమతులు వచ్చాయన్న అంబటి.. పోలవరం ముంపు ఉంటుందనే 7 మండలాలను ఏపీలో కలిపారని గుర్తుచేశారు. వరదల సమయంలో రాజకీయాలు తగవని మంత్రి అంబటి హితవు పలికారు. తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ 5 గ్రామాలు ఇచ్చేయాలని అంటున్నారని.. భద్రాచలం ఇవ్వాలని అడిగితే ఇచ్చేస్తారా? అని ప్రశ్నించారు. ఏదైనా సమస్య ఉంటే కేంద్రంతో మాట్లాడాలని గానీ, ఇలా వివాదం చేయకూడదని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఘర్షణ అవసరం లేదని, అందరం కలిసి మెలసి ఉండాల్సిన వాళ్లమని తెలిపారు.

# కష్టపడిన ఇన్ఛార్జిలే ఎమ్మెల్యే అభ్యర్థులు

## ఎంపీ అభ్యర్థి మతుకుమిల్లి శ్రీ భరత్



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి నియోజకవర్గ ఇన్ఛార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గీతం విద్యాసంస్థల అధినేత మత్తుకుమిల్లి శ్రీ భరత్ విచ్చేసి మాట్లా డుతూ ముఖ్యంగా నియోజకవర్గంలో వచ్చినటువంటి వదం తులు హాస్యాస్పదంగా ఉన్నాయని వాటిని నమ్మద్దని కష్టపడినవారి వెంట పార్టీ ఎప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ చాలా బాగా పనిచేస్తున్నారని పార్టీ వారి పై పూర్తి నమ్మకంతో ఉందని పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాల్ని తూచా తప్పకుండా చేస్తూ విజయపదంలో దూసుకుపోతుందని ఖచ్చితంగా ఈసారి భీమిలి నియోజకవర్గం టీడీపీ కైవసం చేసుకుంటుందని కాబట్టి వలస నాయకులు వస్తారని ఇన్ఛార్జిని మారుస్తారని ఎటువంటి వదంతులను నమ్మవద్దని ఎట్టి పరిస్థితుల్లో ఇన్ఛార్జిని మార్చే ప్రసక్తి లేదని అందరూ రాజబాబు వెంటే ఉండి విజయ పదం లో నడిపించాలని తెలియజేశారు. ఇంచార్జ్ కోరాడ రాజబాబు మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉన్న నాయకులందరూ సహకరిస్తూ కార్యక్రమాలు అన్నిటినీ విజయవంతం చేసినందుకు అలాగే రాబోయే రోజుల్లో కూడా మీరందరి సహాయ సహకారాలు ఇదేవిధంగా కొనసాగిస్తూ భీమిలి నియోజకవర్గం లో టీడీపీని అత్యధిక మెజార్టీతో ఎగరేసే విధంగా నడవాలని తెలియజేస్తూ అన్ని కార్యక్రమాలను నా మీద నమ్మకం ఉంచి నా వెంట నడిచి విజయవంతం చేసినందుకు గాను నియోజకవర్గ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో మూడో డివిజన్ అధ్యక్షులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట నూకరాజు భీమిలి రూరల్ అధ్యక్షులు మరియు విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డి ఏ ఎన్ రాజు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు రాష్ట్ర వాణిజ్య ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ ఐదవ వార్డ్ కార్పొరేటర్ హేమలత రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, గోడి అరుణ, కోరాడ రమణ విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ట సురేష్ యరబాల అనిల్ ప్రసాద్ జీవీఎంసీ ఒకటో వార్డు పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబు నాలుగవ వార్డ్ అధ్యక్షులు పాసి నర్సింగరావు ఐదవ వార్డ్ అధ్యక్షులు పోతిని సత్యనారాయణ ఆరవ వార్డ్ అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు ఎనిమిదవ వార్డు జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి సీనియర్ నాయకులు బోయి వెంకటరమణ, నరేంద్ర పెంటపల్లి యోగి కనకల అప్పలనాయుడు మారోజు సంజీవ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నెరవేర్చడంలో జగన్‌కు సాటి ఎవ్వరూ లేరు

## నూతన పెన్షన్ పంపిణీలో పైలా, సిరపురపు



పరవాడ విజయభాను న్యూస జూలై 19:ఎవ్ర్ వాడ సచివాలయంలో వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుకలో భాగంగా నూతనంగా మంజూరైన 27 మంది లబ్ధిదారులకు పెన్షన్ పాత్రలను రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాస రావు మాట్లాడుతూ కుల, మతాలు, పార్టీలు, రాజకీయాలతో పని లేకుండా అరుహులందిరికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఫింఛన్ సౌకర్యం కల్పించి అవ్వాతాతలకు అండగా నిలుస్తున్నారన్నారు, మన ప్రభుత్వం అధికారం లోకి వొచ్చక వాలంటీర్ వ్యవస్థ తీసుకుని వొచ్చి అరుహులైన వారిని గుర్తించి, పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేస్తున్నాం అని తెలిపారు, జగనన్న ప్రభుత్వం మహిళల, పేదల, బడుగు బలహీన వర్గాల పక్షపాత ప్రభుత్వం అన్నారు, జగనన్న సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సర్పంచ్ సిరిపురపు మాట్లడుతూ ఇచ్చిన మాట నెరవేర్చడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సాటీ ఎవ్వరులేరు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, పంచాయతీ కార్యదర్శి అచ్చుతరావు, పరవాడ వి.ఆర్.ఓ వెంకటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక చదువుకు బొడ్డేపల్లి భరోసా

## - విద్యకు పేదరికం అడ్డు కాకూడదు

## - జనసేన డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు



డాబాగార్డెన్స్ (విజయభాను న్యూస్): పేదరికం కారణంగా విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని జనసేన డాక్టర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు అన్నారు. దక్షిణ నియోజకవర్గం కి చెందిన శ్రీకాశ్యాప్ స్కూల్ విద్యార్థిని సిహెచ్ మౌనిక చదువుకు ఆయన భరోసా కల్పిస్తూ పుస్తకాలు అందజేశారు. మౌనిక చదువుకి ఆర్థిక ఇబ్బంది ఉందని 35వ వార్డ్ జనసైనికులు రఘు దృష్టికి తీసుకుని వచ్చిన నేపథ్యంలో ఆయన వెంటనే స్పందించారు. మౌనిక చదువుకి సంబంధించి భరోసా కల్పిస్తూ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుని మించిన ఆస్థి మారేది లేదన్నారు. వారి ఉన్నతఆశయాలకు పేదరికం అదంకి కాకూడదన్నారు. ఈ తరుణంలోనే మౌనిక ఆశయసాధనకు తన వంతు సహాయం అందించానన్నారు. మౌనిక విద్యకు సంబంధించి అన్ని విధాలా ఆదుకుంటానని పేర్కొన్నారు. కార్యక్రమం లో జనసేన దక్షిణ నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఈ ఆహారాలతో క్యాన్సర్లను నిరోధించవచ్చు



క్యా...న్స...ర్... ఈ మూడక్షరాల్ని తలుచుకుంటేనే మృత్యువు కళ్లముందు మెదులుతుంది. ఆ భయానికి ప్రధాన కారణం.. చెడు అలవాట్లు, అపోహలు, అనుమానాలు, అవగాహన రాహిత్యం వల్లనేనని నిపుణులు చెప్తున్నారు. శరీరంలోని కణాలు క్రమబద్ధంగా విభజన చెందడంలో అదుపుతప్పడం వల్ల కణాలు క్షీణించకుండా సమూహం ఏర్పడి కణితిలా మారుతాయి. ఇవే క్యాన్సర్ వ్యాధికి దారితీస్తాయి. వీటిలో కొన్ని అపాయకరమైనవి. కాగా, మరికొన్ని నిరపాయకరమైనవి ఉంటాయి. అనువంశికత, జీవనశైలి, ఆహారపుటలవాట్లు, మద్యం సేవించడం, తంబాకు, సిగరెట్ అలవాట్లు క్యాన్సర్ రావడానికి ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. క్యాన్సరును ఖచ్చితంగా నివారించే పద్ధతి ఏదీ లేదు. అయితే కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వచ్చే అపాయాన్ని కొంతవరకూ నివారించుకోవచ్చు. కేన్సర్ అనగానే భయపడిపోవడం కన్నా.. అసలు ఎందుకు వస్తుంది..? వచ్చినప్పుడు ఎలా గుర్తించాలి..? రాకుండా ఎలాంటి జీవనశైలిని అలవర్చుకోవాలి..? ఎలాంటి ఆహారాలు తీసుకోవడం ద్వారా క్యాన్సర్లకు చెక్ పెట్టొచ్చు..? అనే విషయాలను తెలుసుకోవాలి. మనం తీసుకునే ఆహార పదార్థాలతో క్యాన్సర్లు వస్తాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తుండగా.. పలు రకాల ఆహారాలతో క్యాన్సర్లకు చెక్ పెట్టొచ్చని డాక్టర్లు చెప్తున్నారు. విటమిన్ బీ ఎక్కువగా లభించే ఆహారాలు, ఉదయం అల్పాహారంగా తీసుకొనే తృణధాన్యాలు, గోధుమ ఉత్పత్తుల్లోని ఫోలేట్ అనే రసాయనం కోలన్, రెక్టమ్, బ్రెస్ట్ క్యాన్సర్లు రాకుండా మనల్ని రక్షిస్తాయి. వెల్లుల్లి జాతికి చెందిన ఆహారాలతో పాటు ఒమెగా 3-ఫ్యాటీ ఆసిడ్స్ ఎక్కువగా ఉండే సాల్మన్ చేపలు, వాల్‌నట్, లిన్‌సీడ్ ఆయిల్‌తో మెదడు క్యాన్సర్లను నివారించవచ్చు.

ముదురురంగు పండ్లు, ఆకుకూరలతో పాటు విటమిన్ ఏ ఎక్కువగా ఉండే బొప్పాయి, క్యారట్, మామిడి వంటి తాజాపండ్లతో నోరు, గొంతు క్యాన్సర్లను నివారించవచ్చు. గుడ్లు ఎక్కువగా తీసుకొనే మహిళల్లో రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుందని కొన్ని పరిశోధనలు వెల్లడించాయి. విటమిన్-సీ అధికంగా ఉండే నిమ్మ, నారింజ, ద్రాక్ష, జామ ఎక్కువగా తినడం వల్ల చర్మక్యాన్సర్ తగ్గే అవకాశం ఉన్నదని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

కాల్షియం సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు కాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయని గుర్తించారు. ప్రోటీన్లను అధికంగా కలిగి ఉన్న సోయా, ఫ్లేవర్డ్ సోయా పాలు, స్నాక్స్ వంటి వివిధ రకాలలో మార్కెట్లో ఇప్పుడు అందుబాటులో దొరుకుతున్నాయి. అధికంగా కాల్షియం లభించే పెరుగు, పాలు, అరటిపండ్లు, వంటి వాటిని ఆహారంలో తప్పక భాగం చేసుకోవాలి. పాలీఫీనాల్స్ ఎక్కువగా ఉండే గ్రీన్-టీ, దానిమ్మ కూడా ప్రోస్టేట్ క్యాన్సర్ కణాల వ్యాప్తిని సమర్థంగా అదుపు చేస్తాయి. బ్రకోలీ, కాలీఫ్లవర్‌తో ప్రోస్టేట్ క్యాన్సర్‌ను నివారించవచ్చని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి. బెర్రీలు, చెర్రీలు, టొమాటో, బ్రాకోలీతోపాటు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే మాంసాహారం, చేపలు, గుడ్లతోనూ ఎముక క్యాన్సర్ నివారించుకోవచ్చు. బీన్స్, అవిసె, సోయా, ద్రాక్షపండ్లు తీసుకోవడం వల్ల కూడా క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. విషయాలు తెలుసుకోవాలి..

క్యాన్సర్ వ్యాధికి గురైన వారు తాము ఎదుర్కొంటున్న రకం క్యాన్సర్ గురించిన విషయాలు తెలుసుకోవాలి. చికిత్స సమయంలో, చికిత్స తర్వాత సైడ్ ఎఫెక్ట్స్ ఎలా ఉంటాయో అర్థం చేసుకొని మసలుకొనేలా ప్రిపేరవ్వాలి. మీరు ఎదుర్కొంటున్న క్యాన్సర్ గురించి కుటుంబసభ్యులతోగానీ, స్నేహితులతోగానీ, కౌన్సిలర్‌తోగానీ చర్చిస్తూ ఉండాలి. అధునాతన చికిత్సల గురించి తెలుసుకొంటూ వాటిని పొందేందుకు వీలు చేసుకోవాలి. ఆందోళనను తగ్గించుకోవడానికి యోగా, మెడిటేషన్, హిప్నాటిజం, తైచీ, అరోమాథెరపీ వంటివి చేయాలి. వీలు చిక్కినప్పుడు అధీకృత నిర్వాహకులచే మసాజ్ చేయించుకోవాలి. చికిత్స నిర్వహణకు ఖర్చు తడిసిమోపెడవుతున్నందున వ్యయంపై దృష్టిసారించాలి. కంటి నిండా నిద్రపోయేలా బెడ్రూంను సిద్ధం చేసుకోవాలి. నిద్రాభంగం కలుగకుండా చూసుకోవాలి. నిత్యం పరిశుభ్రంగా స్నానమాచరిస్తూ శుభ్రమైన వస్త్రాలు ధరించాలి. అదేవిధంగా శరీరంపై అవాంఛిత రోమాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి. ఎప్పుడూ పది మందితో కలిసి ఉండేలా కలివిడిగా ఉండటం ద్వారా సంతోషంగా మెలగవచ్చు.

### ముందస్తు జాగ్రత్తలు

మన శరీరం బరువు అతిగా ఉండటం వల్ల కొన్నిరకాల క్యాన్సర్లు మన అవయవాలపై దాడిచేసే ప్రమాదమున్నది. అందుకని మితంగా ఆహారం తీసుకోంటూ సిగరెట్, మద్యం మానుకోవడం చాలా అవసరం. రెడ్ మీట్‌ను మొత్తానికి దూరంగా పెట్టాలి. బయటి వాతావరణంలో తిగిరే వారికి అల్ట్రా వయోలెట్ రేస్ కారణంగా చర్మ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నందున సన్‌స్క్రీన్ లోషన్స్ వాడుకోవాలి. సాధ్యమైనంత ఎక్కువగా కూరగాయలు తీసుకోవాలి. అయితే విటమిన్ సప్లిమెంట్స్ తీసుకొంటున్నాం మాకేం మందులు, ఆహారాలు అవసరం లేదని అనుకోవద్దు. సప్లిమెంట్స్ కూరగాయలు, పండ్లకు సరిరావని గుర్తించాలి. వీలైనంత వరకు చక్కెర తినకుండా జాగ్రత్తపడాలి. కూల్‌డ్రింక్స్, ఆర్టిఫీషియల్ డ్రింక్స్, మిఠాయిలు, ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం మానేయాలి. వీలైతే బెల్లం వాడుకోవాలి. అందుబాటులో ఉన్న వైద్యుడి వద్దకు వెళ్లి హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ తీసుకోవాలి. నిత్యం కనీసం అర్ధగంటసేపైనా వ్యాయామం చేయడం ద్వారా హార్మోన్స్ విడుదలై కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి. అలాగే బరువు కూడా తగ్గించుకోవచ్చు.



# పుచ్చపండు లాంటి ఆరోగ్యం!

ఎండకాలం వస్తోందనగానే అందరి చూపు పుచ్చపండ్ల మీదికి మళ్లుతుంది. ఎర్రటి గుజ్జుతో కూడి, చూడగానే నోరూరించే వీటిల్లో నీటిశాతం చాలా ఎక్కువ. సుమారు 95% వరకూ నీరే ఉంటుంది. పుచ్చపం డులో బీటా కెరొటిన్, విటమిన్ సి వంటి పోషకాలు దండిగా ఉం టాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లు గానూ పనిచేస్తాయి. అంటే రోగని రోధకశక్తి పెంపొందటానికి తోడ్పడతా యన్నమాట. పుచ్చపండు మాత్రమే కాదు.. తీయ దోస (హనీడ్యూ), ఖర్బూజా (క్యాంటలోప్) సైతం దీని కోవకు చెందినవే. ఖర్బూజాను ఒక ముక్క (80 గ్రాములు) తిన్నా ఆ రోజుకు అవసరమైన విటమిన్ సి, విటమిన్ ఎ మోతాదులో సగం వరకు లభిస్తాయి. వీటిల్లోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడతాయో చూద్దామా.

**కంటి చూపు మెరుగు:** పుచ్చపండు గుజ్జు ఎర్రటి రంగులో ఉండటానికి కారణం బీటా కెరొటిన్. ఇది చర్మం, ఎముకలు ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. వయసు పెరుగుతున్నకొద్దీ కంట్లోని రెటీనా మధ్యభాగం క్షీణించటం మూలంగా చూపు తగ్గిపోయే సమస్యనూ ఇది నివారిస్తుంది. ఖర్బూజాలోని ల్యూటీన్, జియాగ్జాంతీన్ సైతం కంటి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి.

**రక్త ప్రసరణ ఉత్తేజం:** పుచ్చపండు గుజ్జు, తొక్కలో సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం దండిగా ఉంటుంది. ఇది నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తయ్యేలా ప్రేరేపిస్తుంది. ఫలితంగా రక్తనాళాలు విప్పారతాయి. అవయవాలకు రక్త ప్రసరణ మెరుగవుతుంది.

**రక్తపోటు అదుపు:** పొటాషియం మూత్రం ఎక్కువ వచ్చేలా చేస్తుంది. దీంతో రక్తపోటు తగ్గుముఖం పడుతుంది. అందువల్ల పొటాషియం తగినంతగా లభించాలంటే పుచ్చపండు తింటే సరి. ఇలా రక్తపోటు

అదుపులో ఉండేలా చేసుకోవచ్చు. మరోవైపు దీనిలోని లైకోపేన్ గుండెజబ్బు ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది.

**పుండ్లు మాన్పుతుంది:** ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం ఉత్పత్తి కావటంలో పుచ్చపండులోని సిట్రులిన్ పాలు పంచుకుంటుంది.

# ఈ లక్షణాలు మీకుంటే మీరు మేధావే..!

మేధావి అనే మాట వినగానే ముఖం అలా వెలిగిపోతుంది. ఓ మేధావి గురించి మాట్లాడినా, చెప్పినా, లేదా అతడిని చూసినా ఓ రకమైన సంతోషం కలుగుతుంది. ఇంతకీ మేధావి అంటే ఎవరు? అసలు అతడికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి? మేధావి గురించే మాట్లాడుకునే వారిలో మేధావి లక్షణాలు లేవా.. మేధావి కావాలంటే ఎలాంటి లక్షణాలు ఉండాలి అనే అంశంపై బ్రిటన్‌కు చెందిన ఓ అధ్యయనం కొన్ని వివరాలు వెల్లడించింది. ముఖ్యంగా ఈ ఐదు లక్షణాలు ఉంటే మాత్రం మేధావేనట. ఆ లక్షణాలేమిటో ఒకసారి పరిశీలిస్తే..

**1. ప్రతి విషయం గురించి అమితమైన ఆసక్తి**

ఒకే అంశానికి పరిమితం కాకుండా నిరంతరం భిన్న విషయాలను పఠించి వాటిని నేర్చుకోవడం మేధావి లక్షణం. జీనియస్‌లంతా ఇలాగే చేస్తారట.

**2.మీలో మీరు మాట్లాడుకోవడం**

సాధారణంగా కొంతమంది వ్యక్తులు తమలో తాము మాట్లాడుకుంటుంటారు. అప్పుడప్పుడు ఆ మాటలు బయటకు కూడా వినిపిస్తాయి. వారిని చూసి కొంతమంది నవ్వుకుంటారు కూడా. అయితే, అలా మాట్లాడుకునేవారు అస్సలు సిగ్గుపడొద్దట. ఎందుకంటే మేధావులు అలాగే చేస్తారని అధ్యయనం చెబుతోంది.

**3.పుస్తకాల పురుగు**

సాధారణంగా ఎవరైతే నిత్యం పుస్తకాల్లో మునిగి ఉంటారో వారంతా జీనియస్ అంట. వారు పిచ్చిపట్టిన వారిలా పుస్తకాలు చదువుతూ కనిపిస్తారట.

**4.కష్టాలతో ఎంజాయ్**

మేధావులు కష్టాలను సవాలుగా తీసుకుని, వాటిని సొంత తెలివితేటలతో పరిష్కరించుకొని ఆనందంగా గడిపేస్తారంట.

**5.తప్పులు క్షమించి మర్చిపోగలిగే తీరు**

సాధారణంగా మేధావులు తప్పు చేసిన వారిని క్షమిస్తారట. అసలు ఆ విషయాలను అంతపెద్దగా పట్టించుకోరంట.


# మద్యంతో మరింత చలి!

చలి నుంచి కాపాడుకోవటానికి కొందరు మద్యం తాగటం చూస్తుంటాం. దీంతో లాభం కన్నా నష్టమే ఎక్కువ. మద్యం తాగిన తర్వాత ఒళ్లు కాస్త వెచ్చబడినట్టు అనిపించటం నిజమే. అయితే ఇదేమీ ఎక్కువసేపు ఉండేది కాదు. తాత్కాలిక ప్రభావమే. మద్యం రక్తనాళాలు విప్పారేలా చేస్తుంది. ముఖ్యంగా చర్మం కింది సూక్ష్మ రక్తనాళాలు విప్పారతాయి. దీంతో చర్మానికి రక్త సరఫరా పెరిగి, వేడి భావన కలుగుతుంది. ఇది చలి నుంచి కాపాడుకోవటానికి శరీరం చేసే ప్రయత్నానికి విరుద్ధం. సాధారణంగా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ఒంట్లోంచి వేడి బయటకు



వెళ్లకుండా మన శరీరం రక్తనాళాలు సంకోచించేలా చేసుకుంటుంది. మద్యం తాగితే ఈ రక్షణ ప్రక్రియ దెబ్బతింటుంది. చర్మానికి రక్త సరఫరా పెరుగుతుంది. బయటి చలి ప్రభావానికి ఇది త్వరగా చల్లారుతుంది కూడా. మరోవైపు రక్త ప్రసరణ మూలంగా పుట్టిన వేడిని చల్లార్చుకోవటానికి చెమట్లు పడుతుంటాయి. ఫలితంగా ఒంట్లోని అవయవాల ఉష్ణోగ్రత (కోర్ టెంపరేచర్) తగ్గుతుంది. కొన్నిసార్లు మనకు తెలియకుండానే చాలా వేగంగా శరీర ఉష్ణోగ్రత పడిపోతుంది. శరీర ఉష్ణోగ్రత అతిగా పడిపోతే తలతిప్పు, సరిగా మాట్లాడలేకపోవటం, ఏకాగ్రత కొరవడటం వంటి దుష్ప్రభావాలెన్నో ముంచుకొస్తాయి. ఇక అతిగా మద్యం తాగటం వల్ల అధిక బరువు, గుండెజబ్బులు, కాలేయ జబ్బులు, క్యాన్సర్ల వంటి సమస్యల ముప్పులూ పెరుగుతాయి. కాబట్టి చలి నుంచి కాపాడుకోవటానికి మద్యం తాగటం కన్నా వీలైనంతవరకు ఇంట్లోనే ఉండటం, ఉన్ని దుస్తులు ధరించటం, తలకు చెవులకు మఫ్లర్ కట్టుకోవటం, విటమిన్ సితో కూడిన పుల్లటి పండ్లు తినటం, చర్మానికి తరచూ మాయిశ్చరైజర్లు రాసుకోవటం మంచిది.

# గుండె ఆరోగ్యానికి చిన్న మార్పులైనా చాలు!



గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవటం, గుండెజబ్బుల బారినపడకుండా చూసుకోవటం ఎంత ముఖ్యమో కొవిడ్-19 మహమ్మారి మరోసారి గుర్తుచేసింది. గుండెజబ్బులతో బాధపడేవారికి కరోనాజబ్బు తీవ్ర చిక్కులు తెచ్చిపెట్టటం చూస్తున్నదే. కరోనాతో మరణించినవారిలో గుండెజబ్బులు గలవారి సంఖ్యా ఎక్కువగా ఉండటం తెలిసిందే. మనకు కొవిడ్-19 కారక సార్స్-కోవీ-2 కొత్తదే కావొచ్చు. ఇది విసిరిన సవాళ్లు కొత్తవి కావొచ్చు. కానీ గుండెజబ్బుల మీద దశాబ్దాలుగా అధ్యయనాలు సాగుతూనే ఉన్నాయి. జీవనశైలి పరమైన అలవాట్లు గుండె మీద ఎంతగానో ప్రభావం చూపుతాయన్నది ఇవన్నీ స్పష్టంగానే పేర్కొంటున్నాయి. పొగ మానెయ్యటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, చురుకుగా ఉండటం, బరువు తగ్గటం, రక్తపోటు అదుపులో ఉంచుకోవటం, కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవటం, రక్తంలో గ్లూకోజును తగ్గించుకోవటం.. ఈ ఏడు సూత్రాలు గుండెకు ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చాలాకాలంగా చెబుతూనే ఉన్నారు. ఇవి ఒక్క గుండె ఆరోగ్యానికే కాదు, కొవిడ్-19, ఫ్లూ వంటి ఇన్‌ఫెక్షన్ల ముప్పులు తగ్గటానికీ దోహదం చేస్తాయి.

మరీ ఏడు సూత్రాలంటే ఎలా? అన్నీ పాటించటం ఎక్కడ కుదురుతుంది? అనుకునేవారు కొన్ని ఆచరించినా చాలు. ఆ మాటకొస్తే అందరికీ బరువు తగ్గాల్సిన, గ్లూకోజు అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉండకపోవచ్చు. చాలామందికి పొగ తాగే అలవాటూ లేకపోవచ్చు. నిజానికి ఇక్కడ సూత్రాల సంఖ్య ప్రధానం కాదు. ఎంతవరకు ఆచరిస్తున్నామన్నదే ముఖ్యం. మనలో చాలామంది కూరగాయలు, పొట్టుతీయని ధాన్యాలు, చిక్కుళ్లు, పండ్ల వంటివి అంతగా తిననే తినరు. వ్యాయామాలూ సరిగా చేయరు. వారానికి కనీసం 150 నిమిషాల సేపు వేగంగా నడవటం వంటి ఒక మాదిరి తీవ్రమైన వ్యాయామం చేయాలన్నది నిపుణుల సిఫారసు. అలాగే వారానికి కనీసం 2 సార్లు బరువులు ఎత్తటం వంటి కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలూ చేయాలి. ఈ ఆహార, వ్యాయామ నియమాలు రెండింటిని పాటిస్తేనే బరువూ అదుపులో ఉంటుందనుకోండి. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్, గ్లూకోజు సైతం నియంత్రణలో ఉంటాయి. అందువల్ల కొన్ని చిన్న మార్పులతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం మీద దృష్టి పెట్టినా పెద్ద ఫలితమే కనిపిస్తుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు.

ఆహారంలో మార్పు: కొవ్వు పదార్థాలు తగ్గించుకోవటం ముఖ్యం. మాంసాహారులైతే అప్పుడప్పుడు మాంసానికి బదులు చిక్కుళ్లు తినొచ్చు. వీటితో కొవ్వులేకుండానే మంచి ప్రొటీన్ లభిస్తుంది. వేపుళ్లు కాస్త తగ్గించినా మేలే. వనస్పతికి దూరంగా ఉంటే ఇంకా మంచిది. అలాగే బాగా పాలిష్ పట్టిన బియ్యం కన్నా ఒక పట్టు బియ్యం, దంపుడు బియ్యం రుచి చూడొచ్చు. ఇంతకుముందు ఎరగని కొత్త కూరగాయలనూ ఒకసారి లాగించొచ్చు. ఇవేవీ కష్టమైన పనులేమీ కాదు.

గుండె వేగాన్ని పెంచే వ్యాయామాలు: వీటిని 10 నిమిషాలు చేసినా సరే. ఇందుకోసం ఇంటి చుట్టుపక్కల్లోనే కాస్త వేగంగా నడవొచ్చు. వీలుంటే ట్రెడ్‌మిల్ మీద నడవచ్చు. ఎలాంటి వ్యాయామ పరికరాలు లేవని బాధపడాల్సిన పనిలేదు. ఉన్నచోటే ఎగరటం, గుంజీలు తీసినట్టు పిరుదులను మోకాళ్ల ఎత్తు వరకు వచ్చేలా నడుమును కిందికి తేవటం, కాళ్లు లేపటం, చేతులు తిప్పటం వంటివి చేసినా చాలు.

ఆరోగ్య సంఖ్యలపై అవగాహన: గుండె ఆరోగ్యం తీరుతెన్నులను శరీరమే పట్టిస్తుంది. వీటిని గుర్తించే నేర్పే కావాలి. ఇందుకోసం కొన్ని సంఖ్యల గురించి తెలుసుకొని ఉండటం మంచిది. ఒకసారి శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) ఎంతుందో చూసుకోండి. ఇది 18.5 నుంచి 25 మధ్యలో ఉండాలి. పెరిగితే జాగ్రత్త పడాల్సిందే. రక్తపోటు 120/80 కన్నా తక్కువ ఉండాలి. రక్తంలో మొత్తం కొలెస్ట్రాల్ సంఖ్య 200 ఎంజీ/డీఎల్ కన్నా మించకూడదు. ఇక పరగడుపున రక్తంలో గ్లూకోజు 100 ఎంజీ/డీఎల్ కన్నా తక్కువగా ఉండాలి. అయితే ఇవి అందరిలో ఒకేలా ఉండాలనేమీ లేదు. వయసు, ఇతరత్రా జబ్బులు, వంశపారంపర్యంగా వచ్చే స్వభావాల వంటివన్నీ వీటిపై ప్రభావం చూపొచ్చు. ఒకసారి డాక్టర్‌ను సంప్రదించి ఆయా సంఖ్యలు ఎంత మోతాదులో ఉండాలో తెలుసుకొని, నడచుకోవాలి.

# పచ్చబొట్లతో జాగ్రత్త!



పచ్చబొట్టు మనకు కొత్త కాదు. ఒకప్పుడు ముచ్చట కొద్దీ పొడిపించుకునేవారు. ఇప్పుడిదో సౌందర్య సాధనంగానూ మారిపోయింది. ఒకనాటి ఆలివ్ గ్రీన్‌లోనే కాదు, రకరకాల రంగుల్లోనూ పచ్చబొట్లు దర్శనమిస్తున్నాయి. వీటితో అందం ఇనుమడించటం మాట అటుంచితే కొన్ని ముప్పులు లేకపోలేదు. జాగ్రత్తలు తీసుకోకపోతే జబ్బుల బారినపడే ప్రమాదముంది.

కళాకారులు చేత్తో పట్టుకునే పరికరంతో చర్మం లోపలి పొరల్లోకి రంగు ద్రవ్యాలను జొప్పిస్తారు. మత్తుమందు ఇవ్వకపోవటం వల్ల కొంత నొప్పి పుడుతుంది. కొన్నిసార్లు రక్తస్రావం కావొచ్చు. సూదులను సరిగా శుభ్రం చేయకపోతే ఇన్‌ఫెక్షన్లు తలెత్తొచ్చు. హెపటైటిస్ బి, సి వంటి తీవ్ర ఇన్‌ఫెక్షన్లూ సోకొచ్చు.

కొన్ని వర్ణద్రవ్యాల్లో లోహాలుంటాయి. మున్ముందు ఎప్పుడైనా ఎంఆర్ఐ తీస్తే వీటి మూలంగా మంటతో కూడిన నొప్పి రావొచ్చు. వాపు తలెత్తొచ్చు. ఎంఆర్ఐ ఫలితాలూ తప్పుగా రావొచ్చు.

రంగులతో.. ముఖ్యంగా ఎరుపు, ఆకుపచ్చ, పసుపు, నీలి రంగులతో కొందరికి అలర్జీ మొదలవ్వచ్చు. ఇది దురదకు దారితీస్తుంది. కొన్నిసార్లు ఏళ్ల తర్వాత కూడా దురద రావొచ్చు.

చెమట గ్రంథులు ఉండే పొరల్లో రంగులను జొప్పించటం వల్ల చెమట గ్రంథుల పనితీరు అస్తవ్యస్తం కావొచ్చు. చెమట ఉత్పత్తి 50% వరకు తగ్గిపోవచ్చు. పెద్ద పెద్ద పచ్చబొట్లు పొడిపించుకున్నవారిలో ఇలాంటిది ఎక్కువ. వేడి, తేమతో కూడిన చోట్ల పనిచేసేవారికి, క్రీడాకారులకు ఇది చిక్కులు తెచ్చిపెట్టొచ్చు.

ఇన్‌ఫెక్షన్ మూలంగా చర్మకణాలు దెబ్బతిని, కణజాలం గట్టి పడొచ్చు. కొందరికి చిన్న చిన్న గడ్డల్లాంటివి ఏర్పడొచ్చు. దీంతో చర్మం సాగే గుణం తగ్గిపోతుంది. కదలికలు కష్టమవుతాయి. ఇలాంటి సమస్యలకు దీర్ఘకాలం చికిత్స అవసరమవుతుంది.

**ఇవి చూసుకోవాలి..**

- పచ్చబొట్టు వేసేవారు విధిగా చేతులకు గ్లవుజులు ధరించేలా, స్టెరిలైజ్ చేసిన పరికరాలనే వాడేలా చూసుకోవాలి.
- టేబుళ్లు, చర్మాన్ని స్టెరిలైజింగ్ ద్రావణాలతో శుభ్రం చేసిన తర్వాతే పచ్చబొట్టు పొడిపించుకోవాలి.
- పచ్చబొట్టు వేయించుకున్నాక చర్మాన్ని పొడిగా ఉంచుకోవాలి. దుమ్ముధూళి, ఎండ పడనీయొద్దు. చర్మానికి అంటుకుపోయే దుస్తులు వేసుకోవద్దు. బొట్టు వేసిన భాగం నయం కావటానికి రెండు వారాలు పట్టొచ్చు.

# ఎ.ఎమ్.సి, కె.జి.హెచ్ లకు ఇది చాలా చిరస్మరణీయమైన మరియు చారిత్రక దినం

## ఆంధ్ర వైద్య కళాశాల 100వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్






విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్ర వైద్య కళాశాల 100వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం ఆంధ్ర వైద్య కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ.ఎమ్.సి, కె.జి.హెచ్ లకు ఇది చాలా చిరస్మరణీయమైన మరియు చారిత్రక దినం గా పేర్కొన్నారు. నేను ఒక వైద్యుడిగా ఎ.ఎమ్.సి, కె.జి.హెచ్ లకు మేలు చేయాలనే ప్రాథమిక ప్రవృత్తిని కలిగియున్నానన్నారు. ప్రతి ఒక్కరు తమ పని వేళల్లో హాయిగా పని చేసుకుంటారు, కానీ వైద్య రంగంలో మాత్రం సమయం అనేది ప్రత్యేకంగా ఏమీ ఉండదన్నారు.

ఇప్పటికే జిల్లాలో వైద్య ప్రయోజనాల కోసం చాలా అనుమతులు మంజూరు చేశామన్నారు. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మార్చురీ డెవలప్మెంట్ కొరకు 60 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. 25 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న పూర్వ విద్యార్థుల శతాబ్ది సెంటినరీ భవనాన్ని సంవత్సర కాల వ్యవధిలో పూర్తి చేస్తామన్నారు. సెంటినరీ భవనం కోసం చాలా ఉదారంగా సహకరిస్తున్న వైద్యులు మరియు సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు.

ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించబడే అన్ని కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. ఎ.ఎమ్.సి ప్రిన్సిపాల్ డా.జి.బుచ్చి రాజు మాట్లాడుతూ సెంటినరీ భవన నిర్మాణం కోసం విశాఖ జిల్లాలో నివాసముంటున్న పూర్వ విద్యార్థులు రూ.51లక్షలు అందజేశారన్నారు. ఇతర దేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు రూ.12 కోట్లు ఇస్తామని ప్రకటించారు అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పూర్వ విద్యార్థులు మరియు అధ్యాపకులందరూ సెంటినరీ భవన నిర్మాణానికి విరాళాలు ఇవ్వాలని ఆయన కోరారు.

డా.నాగేంద్ర మైని, డా. రవిరాజు విడియో ద్వారా వారి సందేశాన్ని వివరించి, తాము కూడా భవన నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ప్రకటించారు. పూర్వ విద్యార్థులు మరియు వైద్యులు అందించిన విరాళాలను జిల్లా కలక్టర్ చేతులు మీదుగా ఎ.ఎమ్.సి ప్రిన్సిపాల్ కు చెక్కుల రూపంలో అందజేశారు. అనంతరం కళాశాల 100వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసారు.

ఈ కార్యక్రమంలో డా.పి.మెథిలి, సూపరింటెండెంట్ కె.జి.హెచ్, డా.వి.మన్మధరావు ఎ.ఎమ్.సి వైస్ ప్రిన్సిపాల్ , డా.ఆర్. శశి ప్రభ రిటైర్డ్ డైరక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్, ఫ్రొఫెసర్స్, వైద్యులు, విద్యార్థిని, విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బోకం శ్రీనివాస్ ప్రజా సేవలు మరింత విస్తృతం కావాలి

**- ఘనంగా సబ్బవరం శ్రీమంతుడు బోకం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు**
**- శుభాకాంక్షలు తెలియజేసిన పలు సంఘాల నాయకులు, విద్యా, వ్యాపార, రాజకీయ ప్రముఖులు**





మురళీ నగర్ (విజయభాను న్యూస్) : ప్రజా నాయకుడు, సంఘ సేవకుడు, వ్యాపారవేత్త బోకం శ్రీనివాస్(నెంబర్ -9) జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం గ్రేటర్ విశాఖ 50 వార్డు మురళీ నగర్ లో ఉన్న ఆయన నివాసంలో ఘనంగా వేడుకలు జరిపించారు.ఈ సందర్భం గా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు బోకం శ్రీనివాస్ కు పులగుచ్చని అందజేసి దుష్శాల్వతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ బోకం శ్రీనివాస్ వ్యాపార రంగంలో రాణిస్తూ ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, సంఘ సేవకుడిగా ఈయన ప్రజా సేవలో మరింత ముందు ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా తో పాటు సబ్బవరం మండలంలో శ్రీమంతుడిగా పేరుగాంచిన బోకం శ్రీనివాస్ విద్యా, వైద్య, ఆధ్యాత్మిక రంగాలకు గుప్త దానాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సేవతోపాటు భగవంతుని సేవలో నిత్యం పాలుపంచుకుంటున్న బోకం శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు.

ఈ కార్యక్రమంలో సబ్బవరం మండలం వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవిందా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాగాది విజయ్,మురళీ నగర్ వెలమ సంక్షేమ సంఘం నాయకులు, చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధులు,బోకం శ్రీనివాస్ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఈ క్రాప్ నమోదు ద్వారా లబ్ధి చేకూరాలి


### పూనం మాలకొండయ్య, వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్): రాష్ట్రంలో ప్రతి రైతుకు ఈ క్రాప్ నమోదు ద్వారా వ్యవసాయ ఫలాలు అందాలని వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ. పూనం మాలకొండయ్య పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం విశాఖపట్నం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు , జాయింట్ కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన, పట్టుపరిశ్రమ మరియు రెవిన్యూ అధికారులతో ఈ క్రాప్ నమోదుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పూనం మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వ్యవసాయదారుడు కి పండించే ప్రతి పంట ఇ-క్రాపు ద్వారా నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి చేయవలసిన కార్యాచరణ పై పలు సూచనలను తెలియజేశారు. పట్టాదారు రైతులతో పాటు కౌలు రైతులందరికీ కూడా ఇ-క్రాప్ ఫలాలు అందాలని వెల్లడించారు. కౌలు రైతులకు ఇ-క్రాప్ నమోదు సమయంలో భూ యజమానులు ఎటువంటి భయాందోళనలకు గురి కావలసిన అవసరం లేదని తెలియజేశారు. భూమి యాజమాన్య హక్కులు సంబంధిత భూయజమానికి మాత్రమే చెందుతాయని, కేవలం పంట నష్టం పరిహారం మాత్రమే కౌలు రైతులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇ పంట నమోదు చేసినట్లయితే వై.ఎస్.ఆర్.సున్నావడ్డీ పంట రుణాలు, వై.ఎస్.ఆర్ ఉచిత పంటల భీమా పథకం, పంట నష్ట పరిహారంతో పాటు ధాన్యం కొనుగోలు కూడా చేసుకోవచ్చని తెలియజేసారు. అదే విధంగా రైతు భరోసా కేంద్రాలను రెవెన్యూ గ్రామాలకు అనుసంధానం చేయాలన్నారు . గ్రామాల నుండి వి.ఎ.ఎ/వి.ఆర్.ఓ పంటలు నమోదు చేయాలని, మండలాల నుండి తహసిల్దార్లు/మండల వ్యవసాయ అధికారులు వి.ఎ.ఎ/వి.ఆర్.ఓలకు శిక్షణ ఇస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నుండి డా. ఏ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, డిఆర్ఓ శ్రీనివాస్ మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పాల్గొన్నారు.

# ప్రపంచ అగ్రశ్రేణి వర్సిటీలలో గీతం విద్యార్థులకు ప్రవేశం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి వివిధ అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు పూర్తి చేసిన 91 మంది గీతం విద్యార్థులకు ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో ఈ ఏడాది పరిశోధకులుగా అవకాశాలు లభించాయని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ బి.రవికాంత్ తెలిపారు. అమెరికా, యు.కె, ఆస్ట్రేలియా, జర్మనీలలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు మెకట్రానిక్స్, బయోమెడికల్ మరియు ఫార్మస్యూటికల్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు ఇన్నోవేషన్ విభాగాలలో గీతం విద్యార్థులు పరిశోధనలు జరపడానికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్యావకాశాలు పొందడానికి తాము నిరంతరం మార్గదర్శకం వహిస్తున్నామని పేర్కొన్నారు.

# అధికారం అంటే అజమాయిషీ కాదు

**- ప్రజలందరి సంక్షేమమే సీఎం జగన్ సిద్ధాంతం**
**- నియోజక వర్గానికి రెండు కోట్లు**
**- సిఎం అభివృద్ధి నిధి నుంచి 175 నియోజకవర్గాలకు రూ.350 కోట్లు**
**- కొత్త లబ్ధిదారుల ఖాతాలోనగదు జమ చేసిన ప్రభుత్వం**
**- ట్విట్టర్ లో ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): అధికారం అంటే అజమాయిషీ కాదని.. అధికారం అంటే ప్రజల మీద మమకారమని ఎంపీ (రాజ్యసభ) విజయసాయిరెడ్డి ట్విట్టర్ ద్వారా పేర్కొన్నారు., ప్రజలందరి సంక్షేమం అన్నది సీఎం జగన్ మోహన్ రెడ్డి సిద్ధాంతమని చెప్పారు. న్యాయంగా.. అవినీతికి తావులేకుండా కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ సంకల్పమని ఆయన చెప్పారు. సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా అందని వారికి మరో అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం సోమవారం రూ. 137 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. అధికారం అంటే అజమాయిషీ కాదు.. అధికారం అంటే ప్రజల మీద మమకారం అని సీఎం జగన్ ఈ సందర్భంగా పేర్కొన్నారని ఎంపీ విజయసాయిరెడ్డి గుర్తు చేశారు. శాసనసభ నియోజకవర్గాల అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి అభివృద్ధి నిధి నుంచి ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.2 కోట్ల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని రాజ్యసభ సభ్యులు,వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. పలు అంశాలపై ఆయన మంగళవారం ట్విట్టర్ లో స్పందించారు. మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు రూ.350 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఆ మొత్తం నిధుల్లో తాగునీటి సరఫరా పనులకు 25 శాతం వినియోగించుకొవచ్చునన్నారు.

ఎస్సి,ఎస్టి నియోజకవర్గాల్లో నూరు శాతం నిధులు ప్రణాళిక ద్వారా వ్యయం చెయ్యవచ్చునని తెలిపారు.

# సమస్యల తక్షణ పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం

### 50వార్డు లో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె.కె రాజు



మాధవధార (విజయభాను న్యూస్) : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వార్డు వుడాకోలని-1 సచివాలయం 1086292 మాధవదార రామాలయం ప్రాంతాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు స్టాండింగ్ కమిటీ మెంబర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు.చంద్రబాబునాయుడు అండ్ కంపిణీ కలిసి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలెవరు నమ్మడం లేదని వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు మాటలు మాత్రమే చెప్పేవారని వై.యస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం తను చెప్పింది చేతల్లో చేసి చూపిస్తున్నారని అన్నారు. వాళ్ల చేసేటప్పుడు అంతా కాగితాలపై, పొద్దున్న పేపర్లలో మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు జగనన్న పరిపాలనలో అంతా ప్రజల చేతికి అందుతోందని, క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ శశికళ, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,బర్కత్ అలి,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,వార్డు అధ్యక్షులు పప్పల సునీత,పైడి రమణ,నీలి రవి,గుజ్జు వెంకటరెడ్డి,సీనియర్ నాయకులు & అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు,రాష్ట్ర మరియు బీసీ కార్పొరేషన్ చైర్మన్ & డైరెక్టర్లు 50వార్డు నాయకులు బాగాతి విజయ్, కృష్ణారావు మాస్టర్,నంబల రాజేష్, యం.లక్ష్మీ,రఘు, శ్రీను,త్రినాధ్, నారాయణస్వామి, మాలతి, సరస,రామారావు, నూకరాజు, చిరంజీవి,సోని తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com